



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

గురువారం 25, సెప్టెంబర్ 2025


## ప్రతి అర్హుడికి ఇల్లు, ఆర్థిక మద్దతు అందించడమే

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- రైతుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు..
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవెల్లి వీరభద్రరావు ప్రమాణ స్వీకారం
- ఇందిరమ్మ ఇళ్ల, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

2 లో..



**అశ్వరావుపేటటౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)-** రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రతి అర్హుడికి ఇల్లు, ఆర్థిక మద్దతు అందించడం ప్రభుత్వ లక్ష్యమని, రైతుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అశ్వరావుపేట డివిజన్లో కొత్తగా ఏర్పాటు అయిన వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ, ఆత్మ కమిటీ రైతు సంక్షేమానికి ముఖ్యమైన ఘట్టంగా రైతు సలహా కమిటీ చైర్మన్, 24 మంది సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం, 966 ఇల్లు లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ, అలాగే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 19 లబ్ధిదారులకు రూ 19 లక్షల 2వేలు 204ల చెక్కుల పంపిణీ కార్యక్రమం అశ్వరావుపేట శ్రీ శ్రీ కళ్యాణ మండపంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.

## వివాహేతర బంధం..
## “కోరింది” ఒకరి అంతం

- హత్య చేసిన నిందితుడు సహకరించిన మరొకరి అరెస్ట్
- నాలుగు ప్రత్యేక బృందాలతో గాలింపు
- 36 గంటల్లో నిందితుల అరెస్టు
- విలేకరుల సమావేశంలో డీఎస్పీ రెహమాన్

3 లో..



## రామలింగేశ్వర... రక్షమాం...

- ఆలయానికి అలనా పాలన కరవు
- ఖాళీ స్థలంలో చిల్లరగాళ్ల చిల్లర చేష్టలు
- అన్యాక్రాంతమవుతున్న విలువైన ఆలయ భూమి
- ఇది నిజాంపేట రామలింగేశ్వర ఆలయ పరిస్థితి

2 లో..



## అటవీ శాఖలో
## అవినీతి గద్దలు?

- ఇంటి దొంగలే స్మగ్లర్లకు అండ?
- జెట్ స్పీడ్ తో సమాచారం లీక్



6 లో..




## అడవిబిడ్డల
## అరణ్యరోదన

- దవాఖానాకు పోవాలంటే జట్టీలే దిక్కు
- గిరిపుత్రుల దరిచేరని అభివృద్ధి
- ప్రభుత్వాలు మారుతున్నా.. మారని ఆదివాసీల బ్రతుకులు



2 లో..

## అక్రమకట్టడాలపై చర్యలేవి....?








- ఆగని అక్రమ నిర్మాణాలు......?
- సబ్ కలెక్టర్ దృష్టికి చేరిన అక్రమ కట్టడాల వ్యవహారం...
- పత్రికలో కథనాలు వచ్చిన స్పందించని అధికారులు

2 లో..

**కల్లూరు సెప్టెంబర్24(సూర్య న్యూస్):** సరైన అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి నిర్మించే భవనాలు, నిర్మాణాలను అక్రమ కట్టడాలు. అలాంటివే కల్లూరు మున్సిపాలిటీలో అనేకం. ఇలాంటి అక్రమ నిర్మాణాలను ఆపడానికి ప్రభుత్వ అధికారులు, న్యాయవ్యవస్థలు, ప్రజాసంఘాలు నిరంతరము కృషి చేస్తాయి .

# ప్రతి అర్హుడికి ఇల్లు, ఆర్థిక మద్దతు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం







ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవెల్లి వీరభద్రరావు, 24 సభ్యులు నియామక పత్రాలు అందచేసి, అనంతరం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఆత్మ కమిటీ చైర్మన్ పదవికి నియామకం ఒక పెద్దాయనకు న్యాయం చేయడం, రైతుల సంక్షేమం, పేదవర్గాల ఆత్మగౌరవం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ రోజున ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రతి పేదవాడికి నిజమవ్వాలని, రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రతి అర్హుడికి ఇల్లు, ఆర్థిక మద్దతు, భరోసా, భద్రత అందించడం ప్రధాన లక్ష్యం అని మంత్రి స్పష్టంగా చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే ఇళ్ల నిర్మాణం, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, రూ 500 లకే గ్యాస్, గత ప్రభత్వం ఇవ్వని రేషన్ కార్డులను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన త్వరత సుమారు 11 లక్షల మందికి నూతన రేషన్ కార్డులు, సుమారు 7 లక్షల మంది పాత రేషన్ కార్డులలో పేర్ల నమోదు చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదేన్నారు. ఈ విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలు అయ్యాయని, ప్రతి పేదవాడికి హక్కులు, వసతులు సులభంగా అందించబడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ ఎటువంటి ఆర్భాటాలకు పోవటం ఏది చేయగలము ఏది చేయలేము అని అంచనాతో ప్రతి వర్గానికి చెబుతూ పేదవాడి గౌరవానికి భంగం కలగకుండా ఉండేవిధంగా పేదవాడు ఆత్మగౌరవంతో బతికే విధంగా పేదవాడికి పూర్తి మద్దతుగా ఈ ప్రభుత్వం నిలబడుతుందని మంత్రి స్పష్టం చేశారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని ప్రతి పేదవారికి మంచి చేసే కార్యక్రమాన్ని ఈనాడు ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఇల్లు అనేది పేదవారి ఆత్మగౌరమని వారి భరోసా భద్రత కల్పించే విధంగా ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేదవారికి అందిస్తున్నామని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాలలో రాష్ట్రవ్యాప్తంగా విడతల వారీగా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే ఈ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం నుండి ఫౌండేషన్ గృహప్రవేశాల వరకు విడతల వారీగా లబ్ధిదారునికి ఖాతాలో నేరుగా ప్రతి సోమవారం నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పేదవారు ఎక్కడా తలదించుకో కూడదనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల పేదవారి అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ ఆత్మ కమిటీ చైర్మన్ నియామకం రాష్ట్రంలోనే మొదటిసారిగా అశ్వరావుపేట నియోజకవర్గంలో నిర్వహించబడుతున్నందుకు సంతోషంగా ఉందని, ముఖ్యమంత్రి నాయకత్వంలో పేదవర్గాల సంక్షేమానికి అవకాశం సృష్టించడం గొప్ప కార్యక్రమం అని అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ రైతులు, ఇళ్ల లబ్ధిదారులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని, ఆత్మ కమిటీ సభ్యులు పంటల, వ్యవసాయ, చేపల పెంపకం, ఇతర సబ్సిడీ స్కీమ్స్ లో నేరుగా లబ్ధి పొందే విధంగా జిల్లా యంత్రాంగం మద్దతు ఇస్తుందని తెలిపారు. అలాగే, రాష్ట్రంలో కొత్త వ్యాపార, ఉపాధి అవకాశాలు, రైతుల సమస్యల పరిష్కారం, సబ్సిడీ స్కీమ్స్ లో పారదర్శకత, ఇళ్ల నిర్మాణ పథకాల్లో సక్రమ పేమెంట్లు, ఫోన్లు, లాగిన్ లో పెండింగ్ వివరాలు పూర్తిగా క్లియర్ చేయడం మొదలైన అంశాలు పేదవర్గాల సంక్షేమానికి ప్రధాన మార్గదర్శకమని కలెక్టర్ తెలిపారు. అనంతరం మంత్రి చేతుల మీదగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, హౌసింగ్ పిడి రవీంద్రనాథ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, రైతులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర... రక్షమాం..



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ :** మనిషికి దేవుడు రక్ష.. ఏ కష్టం వచ్చినా మొదట గుర్తొచ్చేది దేవుడే.. మానసిక ప్రశాంతత కోసం వెళ్ళేది ఆలయానికే.. అలాంటి దేవుడి గుడి ఆలనా పాలన పట్టించుకునే నాథుడే కరవయ్యాడు.. కోట్లాది రూపాయల విలువచేసే ఆలయ భూమి సైతం పుణ్యక్రాంతమవుతున్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఆలయ ఆవరణలో గంజాయి బ్యాచ్ చిల్లర చేష్టలు చుట్టుపక్కల వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి.. ఇంత జరుగుతున్నా ఎండోమెంట్ అధికారులు ఆ వైపుగా కన్నెత్తి చూడకపోవడం భక్తుల ఆగ్రహానికి కారణమవుతోంది..

**గుడికి రక్షకుడు ఎవరు..?**

ఖమ్మం నగరంలోని 42వ డివిజన్ నిజాంపేట లో ఉన్న శ్రీ రామలింగేశ్వర, అభయ ఆంజనేయస్వామి ఆలయం అభివృద్ధికి నోచుకోవడం లేదు. సుమారు 200 ఏళ్ళ పురాతన చరిత్ర కలిగిన ఈ ఆలయానికి రక్షణ లేకుండా పోయింది. దాతలు విరాళంగా ఇచ్చిన సుమారు 2000 గజాల స్థలం నేడు కోట్లాది రూపాయలు విలువ చేస్తుంది. అయితే ఈ స్థలం ఆక్రమణకు గురవుతోందని స్థానికులు, భక్తులు ఆరోపిస్తున్నారు. నిత్యం స్వామి వారికి ధూప దీప నైవేద్యాలు పెట్టేందుకు సైతం ఖర్చులు వెళ్లని పరిస్థితి నెలకొంది. ఈ ఆలయ అభివృద్ధికి ఎవరు ప్రత్యేక దృష్టి పెట్టకపోవడంతో గుడి అలనా పాలన పట్టించుకునే వారే లేకుండా పోయారు.

**గంజాయి బ్యాచ్ చిల్లర చేష్టలు**

నగరం నడిబొడ్డులో ఉన్న ఈ ఆలయం ఆవరణలో సువిశాలమైన ఖాళీ ప్రదేశం ఉంది. ఆలయ మెయింటెనెన్స్ లేకపోవడంతో ఈ ప్రదేశం పిచ్చి మొక్కలతో నిండి ఉంది. దీంతో గంజాయి బ్యాచ్ ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. రాత్రి వేళల్లో ఎవరూ చూడకుండా ఆవరణంలోకి చొరబడి మద్యం సేవించడం, గంజాయి తాగడం, చిల్లర వేషాలు వేయడం పరిపాటిగా మారింది. దీనివల్ల స్థానికులు, భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇదేమని ప్రశ్నించే ధైర్యం చేయలేని పరిస్థితి నెలకొంది. ఆలయం చుట్టూ రక్షణ కూడా లేకపోవడంతో వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది.

లి కన్నెత్తి చూడని దేవాదాయ శాఖ అధికారులు

ఈ ఆలయాన్ని గతంలోనే స్థానికులు ఎండోమెంట్కు అప్పచెప్పారు. అయినప్పటికీ ఆ శాఖ అధికారులు ఇటువైపుగా కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. ఆదాయం లేదని సాకుతో ఆలయ రక్షణ బాధ్యతలు సైతం వారు విస్మరించారు. ఫలితంగా కోట్లాది రూపాయల విలువ చేసే ఆలయ భూమి సైతం అన్యాక్రాంతమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. గంజాయి బ్యాచ్ వంటి అసాంఘిక శక్తులు ఆలయ ఖాళీ ప్రదేశంలో తిష్ట వేస్తే వారిని అడ్డుకునే వారు లేకుండా పోయారు. దీనిపై స్థానికులు, భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేవాదాయ శాఖ అధికారుల తీరు పై మండిపడుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ కలగజేసుకొని కోట్లాది రూపాయల విలువచేసే ఆలయ భూమిని రక్షించాలని, ఆ భూమిని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని, ఆలయ అభివృద్ధికి రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. అన్యాక్రాంతమవుతున్న విలువైన ఆలయ భూమి



లి ఇది నిజాంపేట రామలింగేశ్వర ఆలయ పరిస్థితి



# అడవిబిడ్డల అరణ్యరోదన

మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– ప్రభుత్వాలు,పాలకులు మారుతున్నా..అడవితల్లి ఒడిలో జీవించే అమాయక ఆదివాసీ బిడ్డల బ్రతుకులు మాత్రం మారడం లేదు. గిరిజన ప్రజల అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్నా అభివృద్ధి మాత్రం వారి దరికి చేరడంలేదు. నేటికీ కొన్ని ఆదివాసీ గ్రామాలు కనీస రహదారులకు కూడా నోచుకోలేని దుస్థితి. అక్కడ నివసించే వారికి అత్యవసరంగా ఆసుపత్రికి పోవాలంటే జట్టీలే దిక్కు. అత్యవసరంగా పాముకాటు, ప్రమాదం జరిగినా గానీ ఆస్పత్రికి పోవాలంటే ప్రాణాలను పోగొట్టుకోవాలసిందే. గ్రామానికి అంబులెన్స్లు కూడా రాలేని పరిస్థితి. గ్రామాల్లోని గర్భిణీలకు పురిటి నొప్పులు వస్తే జట్టీ కట్టాల్సిందే. బుధవారం పినపాక నియోజకవర్గ పరిధిలోని పినపాక మండలంలోని సుందరయ్య నగర్ అనే వలస గిరిజన గ్రామంలో బద్దం జోగి అనే ఆదివాసీ మహిళ పురిటి నొప్పులతో బాధపడుతుంటే కనీసం గ్రామంలోకి అంబులెన్స్ వచ్చే పరిస్థితి లేదు. రోడ్డంతా బురదమయం కావడంతో వాహనాలు వచ్చేందుకు వీలుగా లేకపోవడంతో గ్రామంలోని మగవారు కొంతమంది గర్భిణీని అంబులెన్స్ వరకు సుమారు మూడు కిలో మీటర్లకు పైగా మోసుకువచ్చారు. అక్కడనుండి ఆమెను మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అనంతరం ఆమె మగ బిడ్డకు జన్మనిచ్చింది. సుమారు ముప్పై సంవత్సరాలకు పైగా ఛత్తీస్ ఘడ్ నుండి అనేకమంది ఆదివాసీలు వలసవచ్చారు. సుందరయ్య నగర్ గ్రామస్తులు కూడా అప్పటినుండి ఇక్కడే నివసిస్తున్నారు. ఎన్నికల సమయంలో తమ గ్రామాల్లో తిరిగి ఓట్లకోసం వచ్చి ఎన్నో హామీలను గుప్పించి ఎన్నికల తర్వాత మా గ్రామలవైపు కన్నెత్తి చూడరని ఆదివాసీ ప్రజలు ఆరోపిస్తున్నారు. తమ గ్రామానికి ఇప్పటికైనా సరైన రోడ్డు మార్గం కల్పించాలని.. రోగాలు వస్తే మా జీవితాలు మట్టిలో కలవకుండా కాపాడాలని కోరుతున్నారు.

# అక్రమకట్టడాలపై చర్యలేవి....?

## నోటీసులిచ్చారు.....చర్యలు మరిచారు...

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి అధికారులు వెనకడుగు వేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. కళ్ళ ముందే అక్రమ భవనాలు నిర్మిస్తున్న అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో శూన్యం. అధికారులు నామమాత్రపు నోటీసులు ఇచ్చి, చూచిచూడినట్లు వ్యవహరిస్తున్న తీరు విస్మయానికి గురిచేస్తుంది. అధికార యంత్రాంగం చర్యలు తీసుకోకపోవడం వలన ప్రభుత్వ ఖజానాకి భారీగా గండిపడుతున్న పరిస్థితి కనపడుతుంది. ఇంత జరుగుతున్న నిజం తెలిసి నిస్తేజములో అధికారులు ఉన్నారా? లేదా డబ్బుకు అధికారులు దాసోహం అయ్యారన్న సందేహం కలుగుతుంద. అధికారుల పనితీరుపై ప్రజల్లో అనుమానం కలుగుతోంది. అక్రమ భవనాల నిర్మాణాల విషయములో ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం నిర్లక్ష్యమా...? లేక లంచాల మత్తులో భాగమా..?అని మున్సిపాలిటీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అనుమతులు లేని బహుళ అంతస్తులు, భవనాలపై పత్రికలో కథనాలు, మీడియాలో ప్రచారం జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రచారం జోరుగా చర్చ సాగుతుంది. బరితెగించి అక్రమ కట్టడాలు చేపడుతూ ఉంటే అడ్డుకట్ట వేయడం ఎవరి తరం కాదా అని ప్రజలు అంటున్నారు. అక్రమ కట్టడంలను అరికట్టే అధికారి ఎవరు...? ఉన్నత అధికారులు భరతం పడితే తప్ప వీరి ఆగడాలు ఆపలేమంటూ మున్సిపల్ ప్రజలు గుసగుసలాడుతున్నారు. గతంలో మేజర్ గ్రామపంచాయతీ పరిధి, మున్సిపల్ లో

అక్రమ నిర్మాణాలపై ప్రస్తుతం, కొత్తగా వచ్చిన అధికారులు సిబ్బంది చర్యలు తీసుకోలేమని లిఖితపూర్వకంగా రాసి ప్రజలకు ఇస్తే బాగుంటుందని స్థానికులు కోరుతున్నారు. ఇలా కల్లూరు మున్సిపల్ లో అధికారులు,సెక్షన్ ఆఫీసర్లు, సిబ్బంది అక్రమ నిర్మాణాలను వెనకేసుకు రావడం ఏమిటని ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతున్న చర్యలు తీసుకోకుండా, పత్రికలో వచ్చిన అవినీతి అక్రమాల కథనాలపై స్పందించకుండా, నాకు సంబంధం లేదని చేతులెత్తేయడం ఏమిటో అర్థం కాని పరిస్థితి నెలకొన్నది. కల్లూరు మున్సిపల్ పరిధిలో పూర్తిస్థాయి అధికారులు లేక ఇన్చార్జిల అధికారుల పరిధిలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వాటిని తుంగలో తొక్కి అనేక అక్రమ నిర్మాణాలు చేపట్టారు. వాటిపై ప్రస్తుతం చర్యలు తీసుకుంటారో లేదో అన్న సందేహం కలుగుతుంది. ఆగస్టు 23న ఎన్జీవో కొల్లి అశోక్ చౌదరి రాతపూర్వకంగా సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం కూడా జరిగింది. ఫిర్యాదులు వచ్చిన చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ,దానికి తోడు పత్రికలో కథనాలు వచ్చిన టౌన్ పానింగ్ అధికారులు, కమిషనర్ స్పందించకపోవడం విడ్డూరంగా మారింది. కల్లూరు రెవిన్యూ డివిజన్ పరిధిలోని పురపాలక సంఘము నందు 3 నుండి 5 అంతస్తుల అక్రమ అంతస్తులు నిర్మిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నిర్మాణాలకు అసలు అనుమతులు ఉన్నాయా.? లేవా.? అన్నదానిపై స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

మున్సిపల్ అధికారులు వివరణ

**అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులను వివరణ కోరగా**

అక్రమ నిర్మాణాలు 52 ఉన్నాయని వారందరికీ మున్సిపల్ సిబ్బంది చేత నోటీసులు ఇచ్చామని, వారిలో కొందరు ఆ నిర్మాణాలపై వారు తీసుకున్న అనుమతులకు సంబంధించిన పర్మిషన్ కాగితాలను తమ కార్యాలయంలో ఇచ్చారని మున్సిపల్ అధికారులు తెలిపినారు.

# వివాహేతర బంధం.. "కోరింది" ఒకరి అంతం



కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం పట్టణంలోని గణేష్ టెంపుల్ ఏరియాలో సోమవారం రాత్రి జరిగిన హత్యకు కేసులో నిందితుడు, అతనికి సహకరించిన మరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ తెలిపారు. బుధవారం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రామవరం ప్రాంతంలో నివాసం ఉండే ఒక వివాహితతో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి రామ్మోహన్ రావుకు వివాహేతర సంబంధం ఉందని అన్నారు. గత కొంత కాలం నుంచి అదే వివాహితతో నిందితుడు మహమ్మద్ షహీర్ కు కూడా వివాహేతర బంధం ఏర్పడిందని తెలిపారు. ఇదే విషయంలో రామ్మోహన్ రావు కు షాహీర్ కు పలుమార్లు వాగ్వివాదం జరిగినట్లుగా తెలిపారు. ఈ క్రమంలోనే రామ్మోహన్ రావు ను అడ్డు తొలగించుకోవాలనుకున్న ఉద్దేశ్యంతో షాహిర్ పథకం ప్రకారం రామ్మోహన్ రావును హత్య చేసేందుకు నిర్ణయం తీసుకున్నాడని వివరించారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం పెద్ద సుత్తిని కిరాయికి తీసుకొని సోమవారం రాత్రి రామవరం నుంచి రామ్మోహన్ రావు ఇంటికి వెళ్లాడనన్నారు. నిందితులు వచ్చిన సమయంలో రామ్మోహన్ రావు ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేస్తున్నాడని తెలిపారు. ఇంట్లోకి చొరబడిన షాహిర్ రామ్మోహన్ రావుతో కొంతసేపు వాగ్వివాదం చేశాడని, అనంతరం అతనిని బయటికి తీసుకొని వచ్చి పెద్ద సుత్తితో దాడి చేయడంతో రామ్మోహన్ రావు రక్తపు మడుగులో మృత్యువాత పడ్డాడని తెలిపారు. హత్య జరిగిన అనంతరం నిందితుడు షాహిర్ అతని స్నేహితుడు వంశీ కొంత దూరం వరకు ద్విచక్ర వాహనంలో పారిపోయారని వివరించారు. నిందితులు ఇద్దరిపై టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో రౌడీ షీట్ తెరిచినట్లుగా వివరించారు. అదేవిధంగా హత్యకు పరోక్షక కారణమైన వివాహితపై కూడా కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు. ప్రస్తుతానికి ఆమె పరారీలో ఉందని, ఆమెను కూడా త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. హత్య ఘటన జరిగిన వెంటనే తాను త్రీటౌన్ సీఐ శివ ప్రసాద్ సోమవారం రాత్రి సంఘటనా స్థలానికి వెళ్లి ప్రాథమిక సమాచారాన్ని సేకరించామన్నారు. హత్య ఘటన తెలుసుకున్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు త్రీటౌన్ సీఐ శివప్రసాద్, వన్టౌన్ సిఐ కరుణాకర్, టూ టౌన్ సీఐ ప్రతాప్, చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లతో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఘటన జరిగిన దగ్గర నుంచి నిందితులను అదుపులో తీసుకునేంతవరకు ప్రతి ఒక్కరూ ప్రత్యేకంగా కృషి చేశారని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా ఘటన జరిగిన వెంటనే ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ సైతం సీసీ ఫుటేజ్ సేకరణలో నిందితుల ఆనవాళ్లను గుర్తించే విషయంలో ప్రత్యేక చొరవ చూపారన్నారు. హత్య జరిగిన 36 గంటల్లోనే నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు వారిని కోర్టులో హాజరుపరచనునట్లు తెలిపారు. క్షణికావేశంలో జరిగే ఇలాంటి ఘటనల వల్ల కుటుంబాలు ఇబ్బందుల పాలవుతాయన్నారు. ఈ ఘటనలో మృతుడి కుటుంబం ఇంటి పెద్దను కోల్పోగా మిగిలిన నిందితులు జైలు ఊచలు లెక్క పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని వివరించారు. హత్యలో పాల్గొన్న ప్రధాన నిందితుడు మహమ్మద్ షాహీర్ రామవరం సెంటర్లో మటన్ దుకాణం నడుపుకుంటాడని, అతనికి సహకరించిన మరో నిందితుడు వాసంపెల్లి వంశీ కార్ మెకానిక్ కాగా అతను కూడా రామవరం లోనే ఉంటున్నాడన్నారు ఈ విలేకరుల సమావేశంలో త్రీటౌన్ సీఐ శివ ప్రసాద్, వన్టౌన్ సీఐ కరుణాకర్, చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, 2 టౌన్ సిఐ ప్రతాప్ లు పాల్గొన్నారు.

## ఆత్మ కమిటీ డైరెక్టర్ గా బుంగ పద్మ

**– నియామక పత్రాన్ని అందజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)–అశ్వరావుపేట నియోజకవర్గం ఆత్మ కమిటీ డైరెక్టర్ గా చంద్రుగొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన బుంగ పద్మ ను నియమిస్తూ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతులు మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. బుధవారం అశ్వరావుపేటలో నూతన ఆత్మ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతగా పనిచేసిన ప్రతి కార్యకర్తకు నామినేట్ పదవులు, పార్టీ పదవులు, తప్పనిసరిగా వస్తాయన్నారు. రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు నాయకులకు, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, సొసైటీ చైర్మన్ పదవులు వస్తాయన్నారు. కావున గ్రామస్థాయిలో పార్టీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గా ఎన్నికైన పద్మ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఆత్మ కమిటీ డైరెక్టర్ గా నియమించిన శాసనసభ్యులు జారే, మంత్రి పొంగులేటి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల కోసం అహర్నిశలు శ్రమిస్తూ రైతులు పక్షాన ఉంటూ ప్రభుత్వ పథకాలు రైతులు చేరేలా తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాలోత్ బోజ్యానాయక్, సంకా శంకర్, కడియాల పుల్లయ్య, బుంగ శ్రీను, చంటి, మణికంఠ, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

**–ఇన్చార్జి ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు**



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)– జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) పట్ల విద్యార్థుల అవగాహన కలిగి ఉండాలని బూ ర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చా ర్జి ప్రిన్సిపాల్ సిహెచ్ నాగేశ్వరరావు అన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల బూర్గంపాడు ప్రాంగణంలో జాతీయ సేవా పథకం దే వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఎన్.ఎస్.ఎస్. ప్రాధాన్యం తెలుసుకోవాలని ఆయన అన్నారు. 1969లో మహాత్మా గాంధీ జన్మ శతాబ్ది సందర్భంగా, గాంధీ సిద్ధాంతాలను యు వతలో విస్తరించేందుకు, సేవాభావాన్ని పెంపొం దించేందుకు భారత ప్రభుత్వం జాతీయ సేవా పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. విద్యార్థి దశలోనే సమాజ సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి ముందడుగు వేయడం చాలా ముఖ్యమన్నారు. విద్యార్థులు స్వచ్ఛత, క్రమశిక్షణ, పౌర బాధ్యతలు అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలు, సహకార భావం, సామాజిక సేవా భావన జాతీయ సమైక్యత పెంపొందించడమే దీని లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో సీనియర్ ఫిజిక్స్ లెక్చరర్ ఎన్ఎస్, సీనియర్ మాథ్స్ లెక్చరర్ కొండా ముకుందాం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 6వ బెటాలియన్ ను సందర్శించిన సంజయ్ కుమార్ జైన్



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– మండలకేంద్రంలోని చాతకొండలోని 6వ బెటాలియన్‌ను ఆడిషనల్ డిజిపి టీజీఎస్ పి బెటాలియన్ హైదరాబాద్ సంజయ్ కుమార్ జైన్ , జిల్లా కలెక్టర్ జితీష్ వి.పాటిల్,జిల్లా ఎస్ పి రోహిత్ రాజు బుధవారం సందర్శించారు. ఈ సందర్భగా వారు బెటాలియన్‌లో నిర్మించబడిన అభివృద్ధి కార్యక్రమాలు అయిన డైనింగ్ హాల్, జిమ్ రూమ్, పార్కింగ్ షెడ్, బుద్ద స్టేట్యూ, ఓపెన్ జిమ్, ఎక్స్టెన్షన్ స్పోర్ట్స్ గ్రౌండ్స్ , ఎస్ డిఆర్ ఎఫ్ ఆఫీస్ రూమ్ , అకమిడేషన్ హాల్, ఎంట్రన్స్ గేట్ భూమి పూజ, మొదలైన అభివృధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి , అదనపు కమాండెంట్ బి.వెంకటేశ్వర రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్ లు,ఆర్.ఐ,ఆర్.ఎస్.ఐలు ,జి.వి కిరణ్ కుమార్ సింగరేణి జీఎం (వెల్ఫేర్), బి శ్రీనివాసరావు జీఎం ( ఎక్సప్లోరేషన్ ), బెటాలియన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ యువ నాయకుడు మృతి

**–యువకుడి మృతితో గ్రామంలో విషాదఛాయలు**

**–మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**





చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకుడు మహమ్మద్ సాజీద్ హుస్సేన్ (సజ్జు ) (28) రుద్రంపూర్ వద్ద మంగళవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చంద్రుగొండ గ్రామానికి చెందిన మహమ్మద్ ఇస్మాయిల్, సాధిక్ ఉన్నిషా బేగం, దంపతుల రెండో కుమారుడు సాజీద్ హుస్సేన్ తన ఏడు నెలల కొడుకు ఆరోగ్యం బాగోలేదని ఆసుపత్రిలో ఉన్నాడని కొడుకుని చూసేందుకు వెళ్తుండగా మార్గమధ్యలో తాను నడుపుతున్న ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురై మృత్యువాతపడ్డాడు. మృతుడికి భార్య ఏడు నెలల బాబు ఉన్నాడు. యువ నాయకుడు మృతి చెందిన విషయం తెలుసుకున్న అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బుధవారం ఉదయం ఆసుపత్రికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనో ధైర్యాన్ని కల్పించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం వైద్యులతో మాట్లాడి శవ పరీక్షలు త్వరగా నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పజెప్పాలని ఆదేశించారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోత్ బోజ్యానాయక్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, మండల నాయకులు సారేపల్లి శేఖర్, యువజన మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి మహేష్, కీసర కిరణ్ రెడ్డి, సంకా శంకర్, పుల్లయ్య, బుంగ శ్రీను, ఉపాధ్యాయుడు ఇస్లావత్ వీరన్న, రామారావు, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నమూనా ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**–ఇంటి పట్టాలు,ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు పంపిణీ**



అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోఎంపీడీవో, ఎమ్మార్వో, కార్యాలయ ప్రాంగణంలో ఉన్నటువంటి రైతు వేదికలో, జాతీయ ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు గడ్డపార, పార, ప్లాస్టిక్ తట్టలను, ఇందిర మహిళ పట్టాలు, నమోనా గృహాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించి, పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2006 సంవత్సరంలో ఆనాడు ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కూలీలకు సంవత్సరంలో 100 రోజులు పనిచేసినట్లైతే ప్రతి ఒకరికి గరిష్టంగా ప్రతిరోజు రూ 307లు చెల్లిస్తారని తెలిపారు. అదే వంద రోజులకు రూ 30 వేల 700లు ఒక మనిషికి చెల్లిస్తున్నారని ఉపాధి హామీ పనిచేసే టైం లో వారికి కావాల్సినటువంటి మెడికల్ కిట్టు వాటర్ ఎండకు టెంట్ కూడా ఏర్పాటు చేస్తారని తెలిపారు. పినపాక నియోజకవర్గం ఏజెన్సీ ప్రాంతం రావడం వలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి ఈ నియోజకవర్గంలో ప్రతి మండలంలోని ఉపాధి హామీ కూలీలకు ఈ కిట్లు పంపిణీ చేసినట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లిపాక సహకార సంఘ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, తహసిల్దార్, మణిధర్, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, ఎంపీ ఓ ముత్యాలరావు, యుడిసి పద్మావతి, ఏపీవో సీతారామయ్య, ఎంఈఓ వీరస్వామి,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం**
**-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) - రాష్ట్రంలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించడమే ప్రభుత్వం లక్ష్యంగా పని చేస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.బూర్గంపాడు మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి పథకంలో భాగంగా బూర్గంపాడు మండల ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహమును అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కలను సాకారం చేసుకునే మంచి అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు.దశల వారీగా పేద లందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును అందించేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఇందిరమ్మ నమూనా గృహమును ప్రారంభించు కోవడం చాలా సంతోషకరమని, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. నియోజకవర్గానికి 3500 మంజూరు అవ్వగా పేదలకు ఎక్కువగా ఉన్న నియోజకవర్గం వల్ల మరొక 1000 ఇల్లు అదనంగా మంజూరు చేయాలని రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కోరగా మరో వేయిళ్లు మంజూరు చేశారని పేర్కొ న్నారు. ప్రభుత్వ అధికారులు నిర్దేశించిన కొలతలు మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు వీలైనంత త్వరగా ఇంటి నిర్మాణా పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. పినపాక నియోజకవర్గంలోనీ అర్హులైనటువంటి ప్రతి పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లును దశల వారీగా అందరికీ మంజూరు చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం ఇందిరమ్మ నమూనా గృహం ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో బూర్గంపాడు తహశీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో జమలరెడ్డి, ఏఓ శంకర్,ఏఈ ఐబి సందీప్,ఎంపీఓ బాలయ్య, ఎపిఓ లక్ష్మి, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ, ఎంఈ ఓ ఎదుసింహరాజు, మాజీ ఎంపీపీ కైపు రోసిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**-ఉపాధి హామీ పనిముట్ల పంపిణీని చేసిన ఎమ్మెల్యే పాయం**

బూర్గంపాడు మండలం ఎంపీడీవో కార్యాల యంలో ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ఘనంగా స్వాగతం పలికి పుష్ప గుచ్చాలు,పూ లదండలు, శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ 2006వ సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వంలో ప్రధాని మన్మోహన్ సింగ్ ప్ర వేశపెట్టారని ఆయన అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ పనులు లేని రోజుల్లో పేదలని ఆదుకునే విధం గా పని కోసం వలసలు వెళ్లకుండా నివసిస్తున్న గ్రామంలోనే ఉపాధి దొరికే విధంగా, గ్రామ అభి వృద్ధి



పనులను ప్రోత్సహిస్తూ ఈ పథకాన్ని ప్రవే శపెట్టి పేదల ఆకలి తీర్చిందని ఇందిరమ్మ ప్రభు త్వమని ఆయన తెలిపారు. ఒక రోజుకి అధికా రులు ఇచ్చిన కొలతల ప్రకారం పనిచేసిన వారికి రూ 307 లు వర్తిస్తాయని, 15 రోజుల్లో మీ ఖాతాలో డబ్బులు జమవుతాయని, పని చేసే ప్రదేశాల్లో త్రాగునీరు, సేద తీరేందుకు టెం ట్లు, మెడికల్ కిట్ అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా రూ 13,లక్షల 1,228లతో 377 టీములకు గాను 6885 మంది ఈ పథకం ద్వారా ఈ పనిముట్లను అందుకుంటున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న టువంటి పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని ఆయన తెలిపారు. మహిళ లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ద్వారా మహిళలకు ఆర్థికంగా భారం తగ్గుతుందని, ఇందిరా గృహ జ్యోతి పథకం కింద 200 యూ నిట్లు కరెంటు ఫ్రీ పథకం ద్వారా ప్రతి నిరుపేద కుటుంబం ఆర్థికంగా మెరుగుపడుతుందని ఆయన అన్నారు.

# జిఎస్టి తగ్గింపుతో ప్రజలకు భారీ ఊరట

**- నాలుగు రకాల స్లాబులు... రెండు రకాలకు కుదింపు**
**-సామాన్య ప్రజలు చిరు వ్యాపారుల మీద జీఎస్టీ తగ్గింపు....**
**-ఇకపై జిఎస్టి లో 5, 18 స్లాబులే....**
**-బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి..**
**- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజాధర్మా..**

భద్రాచలం ఆర్సి, సూర్య(మేజర్న్యూస్) -సామాన్యులు, చిరు వ్యాపారులు, రైతులు సహా సబ్బండ వర్గాలకు ప్రయోజనం చేకూరేల ఆరోగ్యం, విద్యకు ప్రాధాన్యత ఇస్తూ జిఎస్టి విధానంలో కొత్త తరం సంస్కరణలు మోడీ సర్కార్ తీసుకువచ్చిందని బిజెపి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్ మాజీ జడ్పిటిసి కుంజా ధర్మా వసతి గృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి బిజెపి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.తాజా వార్తతో అన్నదాతలకు సామాన్యులకు చిరు వ్యాపారులకు సబండ వర్గాల కు మేలు జరగబోతుందని తెలిపారు. దీనిలో భాగంగా ఆసుపత్రుల ఖర్చులు తగ్గనున్నాయని, హొటల్ బిల్లులు దిగిరానున్నాయని దీనితో పర్యటానికి ఊతమందినట్లేనని నిత్య అవసరాల రేట్లు తగ్గడంతో మధ్యతరగతి కుటుంబాలు సేవింగ్స్ పెంచుకోవచ్చు అని, నాలుగు జీఎస్టీ స్లాబులనుండి రెండుకు తగ్గించిన నేపథ్యంలో ప్రజలు ఆనంద వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.కార్లు, ఫ్రిజ్ లు, ఏసీల వంటి లగ్జరీ గూడ్స్ కారుచౌకగా లభిస్తాయని, భారీ వాహనాల మీద జీఎస్టీ తగ్గింపు వల్ల వినియోగదారుడికి రెండు విధాల ప్రయోజనం కలుగుతుందన్నారు. ఒకటి ధర తగ్గుతుంది. రెండోది- వాహనం ధర ఆధారంగా రిజిస్ట్రేషన్,బీమా (ఇన్సూరెన్స్) చార్జీలు ఉంటాయి కనుక వాహనం ధర తగ్గితే..ఆ



దామాషాలో వాటి ఛార్జీలు కూడా తగ్గుతాయి. ఇక దేశంలో అత్యధిక శాతంగా ఉన్న మధ్యతరగతి వర్గానికి, పేదలకు ఊరట కలి గించే అంశం. నిత్యావసరాల ధరలు తగ్గడం. బియ్యం, గోధుమలు, పప్పులపై ప్రస్తుతం విధిస్తున్న జీఎస్టీ 18 శాతం కాగా,అవి 5 శాతం పరిధిలోకి బిజెపి ప్రభుత్వము తీసుకో వచ్చిందని ఆయన తెలియజేశారు. 2004 7 నాటికి ప్రజలందరూ భీమాపాలసితో ఉండాలని ఉద్దేశంతో 12 శాతం ఉన్న వ్యక్తిగత జీవిత,బీమా ఆరోగ్య భీమలపై జిఎస్టి తొలగింపు జరిగిందని, దీనితోచాలామంది బీమా పాలసీలు తీసుకునే అవకాశం ఉందని, ఈ క్రమంలో జీఎస్టీ తగ్గింపు విధానంతో ఒక్కొక్క కుటుంబంలో రూ 40నుండి రూ 50,వేలు ఆదా వచ్చే అవకాశం లేకపోలేదని కేవలం పేద ప్రజల అభ్యున్నత కోసం బిజెపి ప్రభుత్వము పనిచేస్తుందన్నారు. నిత్యవసర వస్తువులు పాల ఉత్పత్తి పై 5% ఉన్న జీఎస్టీని జీరో శాతంకు తగ్గించడం జరిగిందని,ధరలను గణనీయంగా తగ్గించిన మొట్టమొదటి ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని అన్నారు.. పన్నులు తగ్గించడం ఏ ఒక్క వర్గానికి కాకుండా అన్ని వర్గాలకు ఉపయోగపడేలా మోడీ తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు.గతంలో ఉన్న సంకీర్ణ ప్రభుత్వాలు ఎన్నడూ ఇటువంటి నిర్ణయం తీసుకోలేదని 2014 సంవత్సరంలో 11వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక పరిస్థితిని నాలుగవ స్థానానికి తీసుకువచ్చిన ఘనత ప్రధాని మోడీది అని అన్నారు.. దేశ ప్రజల మీద ఉన్న ప్రేమతో మోడీ ఇలాంటి మంచి నిర్ణయాలు తీసుకుంటూ ఉంటే రాహుల్ గాంధీ గబ్బర్ సింగ్ టాక్సీ,ప్రజలను దోచుకునే టాక్సి అని రాహుల్ గాంధీ మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఇద్దేవా చేశారు.ఇకపోతే రూ,9వే ల కోట్లు జీఎస్టీ తగ్గింపుతో తెలంగాణ నష్టపోతుందని ఆ నష్టాన్ని కేంద్రం భర్తీ చేయాలని కోరడానికి ముందు తెలంగాణ రాష్ట్రంలో వేలకోట్ల మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని, పెట్రోలు సైతం జిస్టీ పరిధికి తీసుక రావడానికి సీఎం ముందు ఉండాలని సూచించారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన420 హామీలు ఆరు గ్యారెంటీ లు అమలు చేయడంలో రేవంత్ రెడ్డి సర్కార్ విపలమైందని విమర్శించారు. ఇప్పటికే అన్నదాతలకు ఎంత కావాలో అంత యూరియా కేంద్రం సరఫరా చేసిందని రెండు పాయింట్ ఐదు టన్నుల యూరియా మీ దగ్గర నిల్వ ఉందన్నారు.అదనముగా పది లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి కేంద్రం సరఫరా చేయడం జరిగిందన్నారు.కాంగ్రెసు ఎప్పుడు అధికారంలోకి వచ్చిన రైతులకు కష్టాలు తప్పవు అన్నారు. బిజెపి ప్రభుత్వం రైతులు,ప్రజల సంక్షేమం కోసం ఆలోచనతో పరిపాలన చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, పేరం ఉపేందర్, సీనియర్ నాయకులు మలిశెట్టి రామ్మోహన్ రావు, ఓబీసీ మోర్చ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కనసాని శ్రీనివాస్, రామాచారి, మండల ఉపాధ్యక్షులు అల్లాడి వెంకట సుబ్బారావు, అఖిల భారత మానవ హక్కుల సంఘం అధ్యక్షులు కృష్ణ శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**-రెండు ద్విచక్ర వాహనాల ఢీకొని ఘటన..**
**-మరొకరి పరిస్థితి విషమం.. హైదరాబాద్ తరలింపు**
**-కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న టూ టౌన్ పోలీసులు**





చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- వేగంగా వచ్చి ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన దాని ప్రకారం.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండకు చెందిన మహమ్మద్ సాజిద్ పాషా(27) తండ్రి ఇస్మాయిల్, చికెన్ షాపు నడుపుతున్నాడు. ఈ నెల 23న అతను తన మోటార్ సైకిల్ నెంబర్ టిఎస్- 04- ఇఆర్- 51 85 గల మోటార్ సైకిల్ పై కొత్తగూడెం వస్తున్నాడు. ఈ క్రమంలో సుమారు రాత్రి 9.10గంటల సమయంలో ఫిల్టర్ బెడ్ దాటి కొద్ది దూరం వచ్చేసరికి వర్షం బాగా కురుస్తుండగా కొత్తగూడెం వైపు నుండి పెనగడప వైపుకు వెళుతున్న మోటార్ సైకిల్ పై ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం బైనగూడెం గ్రామానికి చెందిన భార్యా భర్తలు వెళ్ళుచు మోటార్ సైకిల్ నెంబర్ టిఎస్- 28 -బి- 7039 గల బండి రేరాకుల చెన్నారావు తండ్రి సీతయ్య, అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ఎదురుగా వస్తున్న మహమ్మద్ సాజిద్ మోటార్ సైకిల్ ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో మహమ్మద్ సాజిద్ భాషకు ముఖముపై, ఇతర శరీర భాగాలపై బలమైన గాయాలు కావడంతో పాటు దదంపతులకు కూడా గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న టూ టౌన్ సీఐ డీ ప్రతాప్ ప్రమాద స్థలమునకు వెళ్లి తీవ్ర గాయాలైన సాజిద్ పాషాను, మిగతా ఇరువురుని కూడా అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం కొత్తగూడెం గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు. కాగా మహమ్మద్ సాజిద్ భాష చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి 9:45 గంటలకు మృతి చెందారు. గాయపడిన దంపతులనహ మెరుగైన చికిత్స గురించి హైదరాబాద్ తరలించారు. మహమ్మద్ సాజిద్ పాషా బంధువులు బుధవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా టూటౌన్ సిఐ డి ప్రతాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సాంప్రదాయాలకు,ఔన్నత్యానికి ప్రతీక బతుకమ్మ వేడుక

**-పాత పాల్వంచలో ఘనంగా బతుకమ్మ వేడుకలు**
**-పాల్గొన్న కొత్వాల, దేవి ప్రసన్న**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - రంగురంగుల పూలతో అలంకరించి,మంవిాళలు ఉత్సాహంగా ఆడుతూ, సాంప్రదాయాలకు ఔన్నత్యానికి ప్రతీకలు బతుకమ్మ వేడుకలు అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఆధ్వర్యంలో పాత పాల్వంచలో మంగళవారం రాత్రి జరిగిన బతుకమ్మ వేడుకల్లో కొత్వాల,దేవి ప్రసన్న లతో పాటు కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన ముఖ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల,దేవి ప్రసన్నలు మాట్లాడుతూ ఆడబిడ్డలకు ఆత్మగౌరవం పెంచే పండుగ బతుకమ్మ అని అన్నారు. ఈ సందర్భంగా కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు ఆడి పాడారు. ఈ కార్యక్రమాల్లో ఆళ్ళ మురళి,ఎర్రంశెట్టి ముత్తయ్య, బద్ది కిషోర్,పైడిపల్లి మహేష్,వై వెంకటేశ్వర్లు, చింతా నాగరాజు, కందుకూరి రాము,దారా చిరంజీవి, కాపర్తి వెంకటాచారి, సందు ప్రభాకర్, చాంద్ పాషా,సాంబయ్య, డిష్ నాగేశ్వరరావు,వజ్జల రాము, సాగర్,లక్ష్మణ్,హైమావతి అరుణారెడ్డి,భవాని,నిమ్మల నాగమణి, సోములపల్లి శ్రీదేవి, కొండపల్లి తిరుపతమ్మ, రెడ్డిమల్ల మణికంఠ, మసనం శరత్, రత్నం, వంగా రమేష్ ,కిరణ్, మల్లేష్,కరుకుల సతీష్, పాశం నాసరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు

– వందలాది మంది మహిళలతో కలిసి బతకమ్మ డాన్స్ ఆడిన ఎమ్మెల్యే మట్టా దంపతులు.





సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

సత్తుపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో స్థానిక బాలికల ప్రభుత్వ పాఠశాల లో ఘనంగా అంగరంగ వైభవంగా బతకమ్మ సంబరాలను బుధవారం నాడు నిర్వహించినారు. ఈ బతుకమ్మ సంబరాలలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు కలిసి ప్రభుత్వ ఉద్యోగుల తో పాటు వేలాది మంది మహిళలతో , పాఠశాల విద్యార్థులతో బతుకమ్మ ఉత్సవ వేడుకలలో అంగరంగ వైభవంగా నిర్వహించే విధంగా వారితో ఆటపాటలతో ఈ వేడుకలను కన్నుల పండుగల జరిపినారు .పండుగ సందర్భంగా ఎమ్మెల్యే మట్ట దంపతులు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా పండగ శుభాకాంక్షలు అని తెలంగాణ రాష్ట్ర%శీ% లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి అందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు తో ప్రజలు సంతోషం గా వున్నారు అని ముఖ్యం గా ఈ తెలంగాణ రాష్ట్ర%శీ% లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ద్వారా మహిళలు ఇంట పండుగ వాతావరణం వుంది అని అన్నారు. కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ నరసింహ, ఎఫ్టీఓ ,ఎంపీడీఓ, ఎమ్మార్వో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, మున్సిపల్ ఉద్యోగులు, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజలా రాణి, పట్టణ మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణయ్య, కమల్ పాషా, సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## గోపాలపురం గ్రామంలో ఇళ్లల్లోకి వర్షపు నీరు.. పట్టించుకోని అధికారులు

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-



తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామపంచాయతీలో గోపాలపురం లో ఇటీవల భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఇళ్లలోకి నీరు చేరాయి. వర్షపు నీరు ఇంట్లోకి రావడంతో పిల్లలతో ఆరుబయటకు వచ్చారు.వర్షపు నీరు తో గత కొంత కాలంగా ఇబ్బందులు పడుతున్నా పంచాయితీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షపు నీరు ఇళ్లలోకి రావడంతో పిల్లలు, తాము జ్వరాల బారిన పడుతున్నామని, ఆరుబయటే ఉండాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. ఇళ్లలోకి పాములు, తెల్లు, విష పురుగులు ఇల్లోకి వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంభందిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# గంగాదేవిపాడులో దసరా ఉత్సవ శోభ

– సిహెచ్ఎన్ఎం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు
– దేదీప్యమానంగా దర్శనమిస్తున్న అమ్మవారు
–కనులారా దర్శించుకుంటున్న భక్తులు.
– బతుకమ్మను పేర్చి బతుకమ్మ ఆటలాడుతున్న మహిళా భక్తులు





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

దసరా పండుగ బతుకమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలను గంగదేవిపాడు గ్రామంలో అంగరంగ వైభోగంగా నిర్వహిస్తున్నారు. పెనుబల్లి మండలం గంగదేవి పాడు గ్రామంలో చందు నాయక్ మెమోరియల్ ట్రైబల్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత బానోతు జగన్ ఆధ్వర్యంలో దుర్గమ్మ అమ్మవారి మండి రాన్ని ఏర్పాటు చేసి బతుకమ్మ ఉత్సవాల భారీ ఏర్పాట్లు చేసి దసరా శరన్నవరాత్రి ఉత్స వాల ఆహ్వానం పలికారు. సినీ సెట్టింగులతో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా మండపాన్ని ఎల్ఈడి దీప కాంతులతో దేదీప్యమానంగా వెలుగొందుతూ భక్తులకు అమ్మవారు దర్శనమిస్తుంది. మండపం ఆవరణంలో ఆధ్యాత్మికత శోభ సంతరించే విధంగా దేవత మూర్తులు, దేవ దేవతలు గణపతి ,మహా శివలింగం, రాధాకృష్ణులు, వెంకటేశ్వర పద్మావతి ప్రతిమలను ఏర్పాటుచేసి భక్తి భావం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులకు కన్నుల పండుగగా ఉత్సవాలను నిర్వహిస్తూ గంగదేవి పాడు గ్రామంలో అమ్మవారి నామస్మరణలతో





మారు మునిగిపోతుంది. ఈనెల 22వ తేదీన సోమవారం నుండి ప్రారంభమై మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి, రెండవ రోజు శ్రీ గాయత్రి దేవి, మూడవరోజు అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ప్రతి కుటుంబం ఆరోగ్యం, విజయాల కోసం దేవతలను ప్రార్థించడానికి హిందూ గృహంలోని యువతలు, తమ కుటుంబాల సంబంధాలు పదిలంగా ఉండాలని మహిళా భక్తులు బతుకమ్మలను పేర్చి బతుకమ్మ గేయాలు, సాంప్రదాయ ముత్యాలతో మహా గౌరీ జీవిత దాత ఆరాధన చేశారు. 24 వ తేదీ 4వ రోజు శ్రీ కాత్యాయనీ దేవి, 5 వ రోజు శ్రీ మహాలక్ష్మీదేవి,6 వ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి, ఏడవ రోజు శ్రీ మహా చండీ దేవి, 8వ రోజు శ్రీ సరస్వతి దేవి, తొమ్మిదవ రోజు శ్రీ దుర్గా దేవి, 10వ రోజు శ్రీ మహిషాసుర మర్దిని దేవి, 11వ రోజు శ్రీ రాజ రాజేశ్వరి దేవి అవతారాలలో అమ్మవారి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. శనివారం నగరోత్సవం, ఊరేగింపుతో అమ్మ వారిని గంగా నిమజ్జనం జరపనున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో మండపంలో అర్చక పూజారులు తిరుమల భరద్వాజ్,కృష్ణ తేజ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహించనున్నారు. ప్రతి రాత్రి మండపం వద్ద సాంస్కృతిక, సాంప్రదాయ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## వైరాలో వాహనాలను తనిఖీ చేసిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్

–పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు





వైరా సూర్యా ఆర్సీ ::

వైరాలో ప్రధాన రహదారులపై రాకపోకలు సాగిస్తున్న వాహనాలను వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ బుధవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలకు సరైన పత్రాలు లేని వాటిపై కేసులు నమోదు చేశారు. ప్రతి వాహనాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు చేశారు.

అనంతరం ఎంవీఐ మాట్లాడుతూ వాహనాలకు అన్ని పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. లేనిపక్షంలో నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధించడం జరుగుతుందని వెల్లడించారు. రోడ్డు భద్రత సూచనలు ప్రతి ఒక్కరు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడుకు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. కాలం చెల్లిన వాహనాలను నడిపితే సీజ్ చేయటం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళు,మంజూరు చేయండి....

–ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించండి...కెవిపిఎస్

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



ఖమ్మం రూరల్ మండలంలోని ఎం.వెంకటాయపాలెం గ్రామానికి కోల్డ్ స్టోరేజ్ శంకుస్థాపనకు వచ్చిన తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గురువారం అందజేశారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు పాపిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ... ఎంవీ పాలెం గ్రామంలో సుమారు 1000 ఎస్సీ కుటుంబాలు ఉన్నాయని,వారిలో అర్హులైన పేదలు ఇళ్ళు,ఇళ్ల స్థలాలు లేక తీవ్ర అవస్థలు పడుతు న్నారని,రాజకీయాలకతీతంగా ఇల్లు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.గ్రామంలో సర్వేనెంబర్ 396లో ప్రభుత్వ భూమి కలదని,ఆ భూమిలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామంలో ప్రభుత్వ భూమి చాలా ఉన్నదని, అధికారులు పట్టించుకో కపోవడం వల్లన కబ్జాకు గురవుతుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన మంత్రి అర్హులైన పేదలకు ఇల్లు,ఇళ్ల స్థలాలు,ఎస్సీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు గుర్రం మాధవరావు, కొట్టే రామయ్య,రెంటాల నాగేశ్వరరావు,బేతంపూడి రమణయ్య, రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి జూనియర్ కళాశాలలో ఘనంగా జాతీయ సేవా పథక దినోత్సవం

వైరా సూర్య ఆర్సీ 'ఃఃు




స్థానిక రాగూర్ వారి ఎస్ ఆర్ క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథక దినోత్సవ వేడుక జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సేవా దృక్పథం, శాస్త్రీయ దృక్పథం, అలవర్చుకుని నవ సమాజ నిర్మాణం కోసం తమ వంతు కృషి చేయాలని, తమదైన శైలిలో విలక్షణమైన పద్ధతిలో సమాజ అభివృద్ధికి, శ్రేయస్సుకు తోడ్పడాలని, మహనీయుల స్ఫూర్తి తో ముందుకు సాగాలని మీరు చదివే చదువును పరోక్షంగా సమాజ సేవలో ప్రతిక్షేపించాలని పేర్కొన్నారు. జాతీయ సేవా పథక చిహ్నంలో నీ రంగులను గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, పాటలు మొదలైన అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లింగారావు, మజీద్, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర, మాజీ జెడ్పీటీసీ కట్టా



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 24 :**
బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని హైదరాబాద్ లోని వారి నివాస గృహం లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య తో కలిసి కల్లూరు మాజీ జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా కల్లూరు మండలం లోని పలు సమస్యలతో పాటు నియోజకవర్గ పరిధిలోని సమస్యలపై చర్చించడం జరిగింది ఆయా సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ బి ఆర్ ఎస్. పార్టీ నాయకులు పుసునూరి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## సింధు వైద్యానికి ఎన్ఆర్ఐ అభిషేక్ ఆర్థిక సహాయం..

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...



మండలంలోని ధర్మతండాకు చెందిన జర్పుల సింధు వైద్యానికి ఎన్ఆర్ఐ అభిషేక్ రూ. 50వేల ఆర్థిక సహాయం అందించారు. బుధవారం ధర్మతండాకు చెందిన సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి జర్పుల లాలూ ప్రసాద్, అభిషేక్ తో మాట్లాడి ధర్మతండాకు చేరుకుని, సింధును పరామర్శించారు. తన యూట్యూబ్ ఛానల్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు. సింధు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని కోరారు. ఆపదలో ఉన్నవాళ్ళకు మా సహాయం ఎప్పటికి వుంటదని భరోసా ఇచ్చిన అభిషేక్, మిత్ర బృందం కు ధర్మతండా గ్రామస్థులు, సింధు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లాలు ప్రసాద్, వెంకట్, నారాయణ, భద్రు, తారచంద్, సునీల్, పుల్ సింగ్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖలో అవినీతి గద్దలు?

**–ఇంటి దొంగలే స్మగ్లర్లకు అండ?, –జెట్ స్పీడ్ తో సమాచారం లీక్**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్: –**
అటవీ శాఖలు కొంతమంది చింతిస్తే అధికారులు అవినీతి భాగవతానికి అడ్డు అదుపు లేకుండా పోతుంది. అక్రమ సంపాదనకు అలవాటు పడిన అధికారులు అడ్డగోలు దందాలకు ఎగబడుతున్నారు. కంచె చేను మేసిన విధంగా కొంతమంది కిందిస్థాయి ఉద్యోగులు అక్రమ కలప వ్యాపారులతో చేతులు కలపడంతో అక్రమ కలప వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజుల్లుతుంది.అడిగినంత ఇస్తే అడిగేవారు లేరన్నట్లు..ఇంటి దొంగలే స్మగ్లర్లకు అండగా నిలుస్తుండటంతో వృక్ష సంపదను నిలువునా నరికేస్తూ పచ్చదనం లేకుండా పర్యావరణానికి ముప్పు వాటిల్లేలా చేస్తున్నారు. ఈ అక్రమార్కుల దాటికి విలువైన వేప,టేకు,చింత,తుమ్మ లాంటి ఎన్నో వృక్షాలు నెలకొరుగుతున్నాయి. పగటిపూట వృక్షాలను యంత్రాలతో కత్తిరించి చీకటి పడగానే ట్రాక్టర్లలో సామిల్లులకు బట్టీలకు తరలిస్తున్నారు.దీంతో విలువైన కలప ఇటుక బట్టీల్లో బూడిదగా మిగులుతుంది.అటవీ శాఖలో కొంతమంది అవినీతి గద్దల వల్ల పల్లెల్లో





కూడా పచ్చదనం కనుమరుగవుతుంది .గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని ముద్దునూరు గ్రామంలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఓ కలప వ్యాపారి ముద్దునూరు గ్రామంలో ఓ ఏజెంట్ ను ఏర్పాటు చేసుకొని పట్టపగలే అక్రమంగా భారీ వృక్షాలను నరికి ప్రధాన రహదారి పక్కనే ట్రాక్టర్ లో లోడ్ చేస్తుంటే సంబంధిత అటవీశాఖ అధికారికి ఫిర్యాదు చేశామన్నారు. స్పందించిన ఆ అధికారి వెంటనే తన క్రింది స్థాయి అధికారులు పంపిస్తానని సమాచారం ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు. పై అధికారి నుండి సమాచారం అందుకున్న క్రింది స్థాయి అధికారి జెట్ స్పీడ్ తో నేరుగా అక్రమ కలప వ్యాపారిని సంప్రదించి సమాచారం ఇవ్వటమే కాకుండా, అతని తరపున బాధ్యత తీసుకొని సైలెంట్ గా సెటిల్మెంట్ కి ప్రయత్నించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ విషయాన్ని గ్రామస్తుల పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో క్రింద స్థాయి ఉద్యోగి చేసేది ఏమీ లేక అక్రమ కలప తో లోడ్ చేసిన ట్రాక్టర్ను వెనువెంటనే బోర్డర్ దాటించేసాడని గ్రామస్తులు తెలిపారు.తన పరిధి కాదంటూనే తన పై అధికారి ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ స్మగ్లర్లకు అండగా నిలిచిన ఆ ఇంటి దొంగ పై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ...

**– అభిమానుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటు, అండగా ఉంటా– మాజీ ఎమ్మెల్యే కందాళ...**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మండలం బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి భరోసానిచ్చారు, ఆపద వచ్చిందని ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయామని అధైర్య పడొద్దని, బాధిత కుటుంబాలకజలగం నగర్ నందు శ్రీరంగం అనిల్ కుమార్,పొన్నెకల్– కుసుమ వెంకటేశ్వర్లు, కొండాపురం– జాల నాగేశ్వరరావు,ఏదులాపురం–గరిక చుక్కమ్మ,ఎం.వి .పాలెం–మునిగంటి సావిత్రమ్మ,కొత్తకొండ రవీందర్,కొలిచలం నాగేశ్వరరావు,పోట్ల సరోజనమ్మ,రెంటాల చిన్న వెంకన్న,బెత్తంపూడి వెంకమ్మ గూడూరు పాడు– కుర్రి ఆదిలక్ష్మీ,దరిపల్లి సరోజనమ్మ, మంగళగూడెం– ఉసికల ద్రాక్షరాణి, పొల్లేపల్లి– మరికంటి యాదగిరి,బురుగడ్డ లక్ష్మీనారాయణ, నాగెల్లి రమేష్ కుటుంబాలను పరామర్శించి,ఓదార్చి,మనో ధైర్యాన్ని కల్పించిన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి. అనారోగ్యంతో బాధపడుతున్న సింహాద్రి నగర్ దరిపల్లి జయమ్మ గూడూరుపాడు పడిగల వెంకటేశ్వర్లు,మంకెన చంద్రయ్య ని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితుల గురుంచి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కందాల మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నా లేకపోయినా పాలేరు ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని, అన్ని విధాల ఆదుకుంటానని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మీ కష్టసుఖాలలో తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం రూరల్ ప్రెసిడెంట్ బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ ఎండపల్లి ప్రసాద్, పేరం వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ దుర్గయ్య, సొసైటీ చైర్మన్ జరుపుల లక్ష్మణ్ నాయక్, బానోతు కృష్ణ, బానోత్ మోహన్, గద్ద వీరన్న, అక్కినపల్లి వెంకన్న, మేకల ఉదయ్, రెడ్యానాయక్, మురళి, మేకల నాగేశ్వరరావు, మైబెల్లి సాహెబ్, వెంపటి ఉపేందర్, మట్టా వెంకటేశ్వరరావు, బాలు నాయక్, ముత్యం కృష్ణారావుతో పాటు ఆయా గ్రామాల తాజీ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపురూప కలయిక

వైరా సూర్య ఆర్సః



వైరా మండల పరిధిలోని గరికపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1984–85 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 40 సంవత్సరముల తరువాత మంగళవారం కలుసుకోవడంతో వాళ్ల ముఖాలలో ఆనంద ఉత్సవాలు ఒక్కసారిగావెల్లువిరిశాయి. తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమర వేసుకొని నాటి గురువులైన షేక్ వలిజాన్. విజయలక్ష్మి. తుమ్మ వీరభద్రరావు. ప్రకాష్ రావు. ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు దొంతబోయిన సత్యనారాయణ. అప్పటి జూనియర్ అసిస్టెంట్ రిటైర్డ్ ఎంపీడీవో వెంకటేశ్వరరావు లను ఘనముగా సన్మానించినారు. తదనంతరం పూర్వ విద్యార్థులు ఆటపాటలతో. ఉల్లాసంగా .ఉత్సాహంగా. గడిపారు.తమ సహచర పూర్వవిద్యార్థి కొండయ్య కు 25వేల రూపాయలకు పైగా నగదు రూపన ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మేడ సూర్య ప్రసాద్ ,రుద్రాక్ష ల నరసింహ చారి, వాకధాని బాబురావు, గుడిపూడి రామకృష్ణ, ఐలూరి శ్రీనివాసరెడ్డి (గరికపాడు) ఐలూరి శ్రీనివాస్ రెడ్డి (దాసాపురం)కే. రతి ఉమాంబ, వల్లభనేని శ్రీనివాస గాంధీ, నాగరాజు,ఊటుకూరి కృష్ణకుమారి, వనమా నాగమణి, అరుణ, తదితరులు కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



SWARNA BHARATHI INSTITUTE OF SCIENCE & TECHNOLOGY (SBIT)
UGC -Autonomous
(Approved by AICTE, Affiliated to JNTUH, Accredited by NAAC with A+)
H No. 5-7-200/12, Pakabanda Street, Khammam,TS- 507002
Private Un-Aided Non-Minority Institution
A+ NAAC

ADMISSION NOTIFICATION FOR M.TECH.(C.S.E.) UNDER CATEGORY 'B' SEATS FOR THE ACADEMIC YEAR 2025-26

Applications are invited for the admission into I Year M.Tech. (C.S.E.) course under Management Quota (Category 'B') Seats 09 in Nos for the Academic Year 2025-26

Application form and instructions to candidates can be downloaded from the college website www.sbit.ac.in or obtained from the college. Filled in applications shall be submitted on or before 06.10.2025 (Monday) 4 P.M. at college office. Application fee is Rs. 2,000/- (Non-refundable) should be paid offline only. Tuition Fee Rs. 57,000/-.

Eligibility Criteria:
The candidate should have passed B.E./B.Tech. /AMIE in CSE/ CSIT/Electronics & Computers Engg. /IT /Computer Science and Systems Engineering (or) equivalent with 50% (CGPA 5 on a scale of 10) for OC and 45% for reserved categories.
Admissions will be made strictly as per the guidelines of TGCHE, Hyderabad. For further information please contact admission section.

Date: 24-09-2025

Dr. G. Raj Kumar, M.Tech, Ph.D. Principal
Sri G. Krishna, M.Sc, M.Ed. Chairman

Mobile: 9396888826, Ph.No. 8712112331, 8712712331, www.sbit.ac.in; principal@sbit.ac.in

# చాట్ల మరియదాస్ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి....

## -బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**

ఇటీవల అకాల వర్షాలతో చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో నిరుపేద కుటుంబం అయిన చాట్ల మరియదాసు ఇల్లు పూర్తిగా దెబ్బతినడం జరిగింది. మరియదాసు కి ఇల్లు లేకపోవడంతో వారిని బిఆర్ఎస్ నాయకులు కలిసి వారికి ధైర్యాన్ని ఇచ్చి వెంటనే చింతకాని తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంకెన రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి ఎవరైతే అర్హులు ఉన్నారో ఇందిరమ్మ ఇళ్ళకి అర్హులను గుర్తించి వారికి ఇల్లు మంజూరు చేయాలని వారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల కమిటీ నాయకులు గురిజాల హనుమంతరావు, వెంకట రామయ్య, చాట్ల సురేష్, చాట్ల భగవాన్ మరియు తదితరులు పాల్గొన్నారు.ఆ ఇంటిని వారి కుటుంబాన్ని బి ఆర్ ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ



నిరుపేద కుటుంబం అయిన మరియదాసు కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరినారు. అలాగే మండలంలో ఇల్లు లేని వారికి మొదటి ప్రాధాన్యత లో గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చాట్ల.సురేష్, చాట్ల.భగవాన్, షేక్.షరీఫ్,చాట్ల.పెద్ద రాధయ్య,మామిళ్ల గోపాల రావు, అయినాల.రమేష్ మరియు గ్రామస్తులు కలిసి పరామర్శించారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**ఖమ్మం, సూర్య బ్యూరో సెప్టెంబర్-24:**

రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రివర్యులు, బుధవారం ఖమ్మం రూరల్ మండలం యం. వెంకటాయపాలెం గ్రామంలో 15 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 9 వేల 700 మెట్రిక్ టన్నుల శీతల గోదాముల నిర్మాణానికి జిల్లా కలెక్టర్, సిపి లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 10 సంవత్సరాల కాలంలో గత పాలకులు గిడ్డంగుల సామర్థ్యం 3 లక్షల మెట్రిక్ టన్నుల పెంచితే, మన ప్రజా ప్రభుత్వం 5 లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణ పనులు చేపట్టిందని, రాబోయే 3 సంవత్సరాలలో వీటిని పూర్తి చేస్తామని అన్నారు. గిడ్డంగుల సంస్థ ద్వారా గతంలో ఎన్నడు లేని విధంగా మొట్టమొదటిసారిగా జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ గా కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, 9700 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో కోల్డ్ స్టోరేజ్ ను 15 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని, సంవత్సర కాలంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం పూర్తి చేసి, వాణిజ్య పంటలు పండించే రైతన్నలకు ప్రైవేటు కంటే అతి చౌకగా కోల్డ్ స్టోరేజ్ అందుబాటు లోకి తీసుకుని వస్తామని అన్నారు.రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయలు రైతుల రుణమాఫీ పూర్తి చేసామని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతులను రాజు చేయడమే లక్ష్యంగా నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేస్తున్నా మని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల యూరియా సమస్య ఏర్పడితే ఢిల్లీలో రైతుల పక్షాన పోరాటం చేసి రైతులకు యూరియా సరఫరా చేసామని, రాబోయే వారం రోజులలో యూరియా సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశామని తెలిపారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే మన ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడతల్లో తప్పని సరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, మరో 3 సార్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నామని అన్నారు. అర్హులైన నిరు పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 15 కోట్ల అంచనాతో చేపట్టిన కోల్డ్ స్టోరేజ్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమని, కోల్డ్ స్టోరేజ్ కోసం అవసరమైన 10 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని, మంత్రి ఆదేశాల మేరకు కోల్డ్ స్టోరేజ్ కు డబుల్ లైన్ రోడ్డు అనుసంధానం చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. కోల్డ్ స్టోరేజ్ నిర్మాణంతో స్థానికంగా రైతులకు మేలు జరుగుతుందని, ఉద్యానవన శాఖ పంటల ఉత్పత్తి పెరుగుతుందని, మిర్చి రైతులకు కూడా కోల్డ్ స్టోరేజ్ ఉపయోగ పడుతుందని అన్నారు. రైతులు కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం కానున్న నేపథ్యంలో పంటల మార్పిడి విధానం అమలు చేయాలని, లాభాదాయక పంటల సాగు వైపు దృష్టి సారించాలని అన్నారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ గిడ్డంగుల శాఖ ఆధ్వర్యంలో పెద్ద గోడౌన్ రైతులకు అందుబాటులోకి వచ్చి భవిష్యత్తులో రైతులు మార్కెట్లో పంట మంచి ధర సాధించేందుకు కోల్డ్ స్టోరేజ్ మంచి అవకాశం లభిస్తుందని అన్నారు. లిరాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఎండి కొర్ర లక్ష్మీ, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వివిధ శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మూడో రోజు భక్తులకు దర్శనమిస్తున్న అన్నపూర్ణ దేవి (శ్రీశాకాంబరీదేవి)

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 24 :**



మున్సిపాలిటీ పరిధి ఎన్ఎస్పి తిరువూరు వెళ్లే రోడ్డులో గల ప్రముఖ శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారి దేవాలయ సన్నిధిలో దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మూడో రోజు భక్తులకు దర్శనమిస్తున్న అన్నపూర్ణాదేవి (శ్రీ శాకాంబరీ దేవి) వివిధ గ్రామాల నుండి వస్తున్న భక్తుల అర్చకులు వేదమంత్రాల నడుమ ప్రతిదినము పూజలు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీ ఫర్నిచర్ హోమ్ నీడ్స్ షాపు ప్రారంభం

## -ప్రారంభకులు రిటైర్డ్ మహిళా ఉపాధ్యాయురాలు సీతారత్నం కొండలరావు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 24 :**



మున్సిపాలిటీ పరిధి కప్పల బంధం రోడ్డులో గల లక్కినేని రమేష్ ఇంటి ఎదురుగా ఉన్న నూతన భవనంలో బుధ వారం శ్రీ ఫర్నిచర్ హోమ్ నీడ్స్ షాపును రిటైర్డ్ మహిళా ఉపాధ్యాయురాలు భారత్ సీతారత్నం కొండలరావు అంగరంగ వైభవంగా ప్రారంభించారు ఎక్కడ డబుల్ కాటన్ మంచాలు కుర్చీలు మిక్సీలు ఇతర సామాన్లు సరసమైన ధరలకు లభిస్తాయని పారా కొండలరావు తెలిపారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గోపాలదేవబోయినపల్లి (జి డీ పీ పల్లి) లో అంగరంగ వైభవంగా నవరాత్రుల ఉత్సవ వేడుకలు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 24 :**



మండల పరిధి గోపాలదేవబోయినపల్లి (జి డీ పీ పల్లి) గ్రామంలో గ్రామ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి దేవీ నవరాత్రుల వేడుకలను అర్చకుల వేద మంత్రాలు నడుమ అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు ఈ ఉత్సవాలలో మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ దేవి నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మవారికి గాజుల మాల అలంకరించిన మహిళా భక్తులు

**కల్లూరు సెప్టెంబర్24(సూర్య న్యూస్):**



కల్లూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు మంగళ గౌరి దేవి అవతారంలో ప్రజలకి దర్శనం ఇవ్వగా, అమ్మవారి చలవాది మమత ఆధ్వర్యంలో ఆరుగురు మహిళలు గాజుల మాలని తయారు చేసి అమ్మవారికి అలంకరించారు. గాజుల మాల తయారు చేసిన వారు కాటేపల్లి చంద్రకళ, దారా స్వాతి, గౌరవరపు సుజి, గౌరవరపు వాసవి, గన్నవరపు మృదుల, ఊర అనూష .ఈ కార్యక్రమంలో గుర్రం మాధవి, కాటేపల్లి ప్రసన్న, రజిని, లక్ష్మి, సామిదాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో కార్డన్ సెర్చ్

**-43 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, మద్యం బాటిళ్ళు స్వాధీనం**
**-యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**
**-అపరిచిత వ్యక్తులు సంచరిస్తే సమాచారమివ్వండి**
**-డీఎస్పీ రవీందర్ రెడ్డి**





**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-**
మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చేపల మార్కెట్ ప్రాంతంలో బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సబ్ డివిజన్ లోని పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని 43 ద్విచక్ర వాహనాలు, 4 ఆటో లను అక్రమంగా నిల్వ ఉంచిన 4 బాక్స్ ల మద్యం బాటిళ్ల ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మణుగూరు డిఎస్పీ మాట్లాడుతూ



ప్రజలకు చట్టపరమైన నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే మీ ప్రాంతాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, ముఖ్యంగా యువత చెడు వ్యసనాల బారిన పడవద్దని గంజాయి, మద్యం, బెట్టింగ్ యాప్ ల జోలికి వెళ్లవద్దని సూచించారు. అంతేకాకుండా మీ మొబైల్స్ కు తెలియని లింక్ లు వస్తే ఓపెన్ చేయవద్దని , ఓపెన్ చేస్తే హాకర్స్ మీ ఫోన్ ని హాక్ చేసి మీ బ్యాంక్ ఖాతాలోని నగదు మాయం చేస్తారన్నారు. ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సమాజంలో మీ వంతు బాధ్యత గా చట్టవ్యతిరేకమైన పనులను ప్రోత్సహించవద్దని, పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## గ్రంథాలయములో నేడు బతుకమ్మ సంబరాలు

**- చైర్మన్ వీరబాబు**



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-**
స్థానిక జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణలో ప్రభుత్వ ఆదేశానుసారం నేడు బతుకమ్మ సంబరాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు పేర్కొన్నారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం రెండు గంటల నుండి జరిగే ఈ వేడుకకు మహిళా అధికారులతో పాటు ఉద్యోగులు స్వయం సహాయక సంఘాల సభ్యులు, గృహిణులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకంగా నిలిచే బతుకమ్మ వేడుక తెలంగాణ జీవనాడి అని, అంగరంగ వైభవంగా పూల పండుగను కలిసికట్టుగా జరుపుకుందామని పిలుపునిచ్చారు.. ఈ సమావేశంలో కార్యదర్శి కరుణ కుమారి, గ్రంథ పాలకురాలు మణి మృదుల గ్రంథాలయ సిబ్బంది పాఠకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## దివ్యాంగ చిన్నారికి ఆపన్నహస్తం

**-మానవత్వం చాటిన రంజిత్ నాయక్**



**భద్రాచలం, ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)-**
భద్రాచలం పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో నివసిస్తున్న 13 ఏళ్ల దివ్యాంగురాలు చిట్టి జీవనోపాధి సమస్యలతో సతమతమవుతోంది. తల్లి అనారోగ్యంతో మంచానికే పరిమితమవ్వగా, అమ్మమ్మ అలిమా సంరక్షణలో ఆ చిన్నారి జీవనం సాగిస్తోంది. పోషణలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని చిట్టి అమ్మమ అలిమా చేతన మీసేవ నిర్వాహకుడు భూక్యా రంజిత్ నాయక్ కు తెలపగా మానవతా దృక్పథంతో స్పందించారు. బుధవారం ఆమె కుటుంబానికి అండగా నిలుస్తూ 25 కిలోల బియ్యంను మదర్ థెరిస్సా వ్యయస్థాపక అధ్యక్షులు కొప్పుల మురళి, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు భూక్యా మాన్ సింగ్ , ప్రభుత్వ ఉపాధ్యాయులు దారావత్ భాస్కర్ చేతుల మీదుగా చిన్నారికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ భూక్యా రంజిత్ నాయక్ లాంటి సేవా దృక్పథాన్ని ఆదర్శంగా తీసుకోని వారికి తోచిన సహాయం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో భూక్యా రంజిత్ నాయక్, కొండపల్లి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అజీంప్రేంజీ స్కాలర్‌షిప్‌లకు బాలికలు దరఖాస్తు చేసుకోవాలి

**-మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా**



**కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-**
అజీంప్రెంజీ స్కాలర్‌షిప్‌లకు బాలికలు దరఖాస్తు చేసుకోవాలనీ మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ, గుర్తింపు పొందిన ప్రైవేట్ కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీబీఎస్ వంటి కోర్సుల మొదటి సంవత్సరంలో చేరిన బాలికలు అజీంప్రెంజీ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఈ స్కాలర్ షిప్ పోందేందుకు ప్రభుత్వ పాఠశాలలు/కళాశాలల్లో 10వ,12వ తరగతులు ఉత్తీర్ణులైన బాలికలే అయ్యి ఉండాలని తెలిపారు. ఈ ఏడాది స్పాట్ అడ్మిషన్లు పొందిన బాలికలు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఈ స్కాలర్షిప్ కు ఎన్నికైన వారికి సంవత్సరానికి రూ 30,లు పొందుతారని మరిన్ని వివరాలకు అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు.ఏ జెడ్ ఐఎంపిఆర్ ఈఎంజెఐఎఫ్ ఫౌండేషన్.ఓఆర్ జి లేదా మైనారిటీ సంక్షేమ సంఘం నంబర్: 8520860785కి కాల్ చేయాలని సూచించారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పూలాభిషేకం చేసిన ఎమ్మెల్యే మట్ట.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
2024-25 ఆర్థిక సంవత్సర సింగరేణి లాభల్లో సింగరేణి కార్మికులకు లాభాలు ప్రకటించి దసరా పండుగ సందర్భంగా బోనస్ అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క కి, రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, జిల్లా ఎంపీ రామ సహాయం రఘు రాం రెడ్డి కి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి కి రాష్ట్ర మంత్రివర్యులు అందరికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు సింగరేణి ఉన్నత అధికారులు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు, పి ఓ, కాంగ్రెస్ నాయకులు తో కలిసి నాయకుల చిత్రపటాలకు పులాభిషేకం చేసినారు.ఈ కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగులు, కాంటాక్ట్ ఉద్యోగులు యూనియన్ నాయకులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవతో.. పార్లమెంట్ సందర్శించిన ఖమ్మం విద్యార్థులు

**-ఈ అవకాశం కల్పించినందుకు పార్లమెంట్ సభ్యులు రామసహాయంకు కృతజ్ఞతలు తెలిపిన అభినవ్ స్కూల్ పిల్లలు, యాజమాన్యం**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పార్లమెంట్ సభ్యులు రామస హాయం రఘురాం రెడ్డి సిఫారసు లేఖతో విజ్ఞాన యాత్రలో భాగంగా న్యూఢిల్లీలోని భారత పార్లమెంట్ భవన సముదాయం, పార్లమెంట్ మ్యూజి యాన్ని ఖమ్మం నగరంలోని అభినవ్ స్కూల్ విద్యార్థులు బుధవారం సందర్శించారు. ఇటీవల ఈ పాఠశాల యాజమాన్యం ఎంపీకి విజ్ఞప్తి చేయడంతో.. వెంటనే స్పందించి ఢిల్లీలోని ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రత్యేక చొరవతో అక్కడ సందర్శన ఏర్పాట్లు పర్యవేక్షించడమే గాక..స్వయంగా విద్యార్థులను కలిసి అభినందించారు. ఈ సందర్భంగా..ఎంపీ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, దేశ అత్యున్నత చట్టసభను సందర్శించడం ద్వారా.. ప్రజాస్వామ్య గొప్పతనం, ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడాలనే ఆకాంక్ష బాల్యం నుంచే మనసులో బలపడుతుందని హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ విశేషాలు తెలియజేసి.. విద్యార్థులను ప్రోత్సహించిన ఎంపీ రఘురాం రెడ్డికి అభినవ్ స్కూల్ ప్రిన్సిపాల్ పారుపల్లి అరుణ, కరస్పాండెంట్ రమణ, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## కమ్యూనికేషన్స్, ఐటీ స్టాండింగ్ కమిటీ సమావేశానికి హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్టాండింగ్ కమిటీ సమావేశం.. బుధవారం న్యూఢిల్లీలో జరగ్గా.. ఖమ్మం ఎంపీ, స్టాండింగ్ కమిటీ సభ్యులైన రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా..కమిటీ చైర్మన్ డాక్టర్ నిషికాంత్ దూబే, రాజ్యసభ సభ్యులు, ప్రసిద్ధ తెలుగు సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్, ఎంపీ, ప్రముఖ సినీనటి కంగనా రనౌత్.. పలు రాష్ట్రాల ఎంపీలతో కలిసి.. కీలక అంశాలపై చర్చించారు.

## అన్నపూర్ణాదేవి, అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం.





**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-**
మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ విజయ కోదండరామ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా బుధవారం మూడవ రోజు ఆలయ అర్చకులు శ్రీ వేదాంతం రాధా కృష్ణమాచార్యులు అమ్మవారిని పచ్చి కూరగాయల తో అన్నపూర్ణాదేవి గా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళలచే కుంకుమ పూజ, లలితా పారాయణం నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# "పిల్లలు కాదు- పిశాచాలు"

## -భౌషత్ కాలానికి తలనొప్పులు
## -తల్లి దండ్రులకు శాపగ్రస్తులు-తస్మా జాగ్రత్త
## -సామాజిక వేత్త లోడిగ వెంకన్నయాదవ్



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)..**
పిల్లలు కాదు పిడుగులు అని పెద్దలు ముచ్చటగా అలనాటి సామెత మాట. అది కాస్త నిజం అన్నట్టుగా ఉన్నది. కాని ఈ నాటి పిల్లలు పదోతరగతి పూర్తి చేసిన నాటినుండి వాడు జీవితం లో సెటిల్ అయ్యేవరకు కొందరు పిల్లలు తల్లిదండ్రులకు పిడుగులు కాదు పిచాచులుగా తయ్యారు అవుతున్నారు.సమాజానికి, కన్నతల్లిదండ్రులకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. అటు సామాజంలో ఇటు కుటుంబం లో కునుకు లేకుండా చేస్తున్నారు.పిల్లల పెంపకం తో పనిలేకుండా చిన్న నాటినుండి నేర ప్రవృత్తి తో పెరుగుతున్నారు.చుట్టూఉన్న వారి పరిసరాల ప్రభావం , స్వేచ్ఛగా జీవించే వెసులు బాటు,భౌషత్ అవసరాలకు సరిపడా ఆర్థిక వెసులుబాటు కుటుంబానికి కలిగి ఉండటం ఏది అవసరం ఏది అనవసరం అని తెలిసేలోపే పిల్లలకు తల్లిదండ్రులు సర్దుబాటు చేయడం వలన పిల్లలకు తన అవసరం ఏమిటో తెలియకుండా పోతుంది.పిల్లలఅవసరాన్ని తక్షణంగా గమనించే లోపే వారు తప్పటడుగులు వేస్తున్నారు.ఎవరి స్థాయిలో వారికి చెడిపోవడానికి ఆ కుటుంబ వెసులుబాటు లేదా అవసరానికి సమకూర్చగలిగిన స్తోమత,వారికి కావలిన సాదనాలు అవసరం లేక పోయినా బండి,సెల్లు,కారు, డబ్బు, విలాసవంతమైన ఇల్లు, పల్లేల్లో రాజకీయ నేపథ్యంతో కూడిన వాతావరణం ఇలా ఒకటి అనికాదు తొందరగా చెడిపోవడానికి కావలసిన ప్రతీఒక్కసాదనాలు అందుబాటులో ఉంటున్నాయి.ఇది చేయవచ్చు చేయకూడదు అని ఆలోచన శక్తి లేకుండా స్నేహం ఇంటర్ నెట్, హర్రర్ చిత్రాలు, యూటూబ్ లో ,ప్రీపెయిడ్ జేమ్స్,ఎక్కువ సమయం వృదావుతుంది. పలుకారణాలు వారికి దగ్గర గా ఉన్నాయి. వాటితో గడపటానికి ఎక్కువ ఇష్టపడతారు.ఉమ్మడి కుటుంబాలు గా లేకపోవడం, అడిగిందే తడువుగా తల్లిదండ్రులు ఇవ్వడం ఆహార అలవాట్లు,చిరుతిండ్లకు అలవాటు పడటం ఒకటి కి ఇంకొకటి తోడుగా పిల్లల ఆలోచనలు రూపాంతరం చెందుతున్నాయి. మత్తుపానీయాలు,గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలు సైతం తల్లి దండ్రుల కంటపడకుండా అలవాటు చేసుకొని ఆమైకంలో తప్పులు చేసి తల్లిదండ్రులకు తలనొప్పులు తెచ్చి కుటుంబం వీదిన పడేలా చేస్తున్నారు. జీవితంలో స్థిరపడటానికి కావాలిసిన మార్గాలకంటే విలాసవంతమైన జీవితం,ఇదే ప్రపంచం అని భ్రమించి ఇటు సమాజాన్ని అటుకుటుంబాని మతి భ్రమించేలా చేస్తున్నారు. క్రిమినల్ మైండ్ తో అనునిత్యం నేరపూరితమైన జీవితంలో మునిగి పోతున్నారు. జీవితం గురించి కుటుంబం గురించి ఆలోచన లేకుండా మూడు పదుల వయస్సు దాటుతున్నా ఉద్యోగం, పెండ్లి, సోసైటి కుటుంబ భాధ్యత మరిచి ముప్పేట మూడుపూటలు తిని కన్న తల్లి దండ్రులకు భారంగా మారుతు బెదిరింపులకు దిగుతున్నారు. కన్ననేరానికి భరించక తప్పదు అన్నట్టుగా తల్లి దండ్రులకు శాపగ్రస్తులు గా కొందరు యువత సమాజానికి, కుటుంబానికి భారంగా తయ్యారు అవుతున్నారు కూడను.కొందరికి ఆకలి, అవసరం అనేది లేకుండా తిరుగుతున్నారు.చేసి బ్రతుకటానికి ఉద్యోగం ఒక్కటే మార్గం కాదు..వ్యవసాయంచి పనిచేస్తే పలు మార్గాలు యువత కాళ్ళదగ్గరకు వస్తాయి. కాని పనిచేసి బ్రతికే అవసరం లేకుండా పోతుంది ఈ నాటి కొందరి యువతకు ఆర్థికంగా వెసులుబాటు కలిగి ఉండటం, మధ్యతరగతి చిన్నకుటుంబాలకు ప్రభుత్వం సంక్షేమ నిత్యఅవసర వస్తువులు,పింఛను, వ్యవసాయ,కార్మికుల జీవనోపాధి పథకాలు, ఆర్థిక వెసులుబాటు కొరకు ఓట్ల భయంతో రాజకీయ నాయకులు అందిస్తున్న తాయిలాలు ప్రభుత్వ స్కీముల రూపంలో పనిచేయకుండా యూవత సోమరితనాన్ని పెంచే ప్రభుత్వ పథకాలు రేపటి కోరకు తిండి లేదు అనే భయం ఈనాటి యువతకు లేకుండా పోయింది.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యం,కిలో రూపాయి సన్నబియ్యం,ఉప్పు పప్పు చింతపండు పంచదార సబ్బులు కూడా ప్రభుత్వ రేషన్ షాపులో దొరుకుతాయి. గ్రామంలో ఉన్న జనాభాకంటే కుటుంబ రేషన్ కార్డ్ లు ఎక్కువ గా ఉన్నాయి. యువతకు ఉపాధి కల్పించే పథకాలు రచించకుండా ఉచితంగా ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వ పథకాలు ఉన్నాయి. చిన్నతనంలో నే డ్రగ్స్ కు అలవాటు పడకుండా ,మత్తుపదార్థాల కు దూరంగా ఉండే కఠినంగా వ్యవహరించే చట్టాలు, అరికట్టే వ్యవస్థ ఇప్పుడు ఎంతో అవసరం.అతరహాలో ప్రభుత్వం ఆలోచన చేయకపోతే చెతికి వచ్చి న యువత చేజారిపోతుంది. అటుసమాజానికి ఇటు కుటుంబానికి యువత భారంగా మారేరోజు వస్తుంది. యువత పెడదారి పట్టకుండా ప్రభుత్వాలు జాగ్రత్త పడాలి..యువత తస్మాత్ జాగ్రత్త,..

# సీపీఎం సీనియర్ నాయకుడు మృతి..

## -నివాళులర్పించిన తమ్మినేని...



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మండలంలోని తెల్దారుపల్లి గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు వేగినాటి లక్ష్మీ నరసయ్య (81) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందారు. లక్ష్మీనరసయ్య మృతదేహాన్ని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం బుధవారం సందర్శించి మృతదేహంపై ఎర్రజెండా కప్పి, పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మృతునికి భార్య వెంకట నర్సయ్య, ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు. లక్ష్మీనరసయ్య మృతదేహాన్ని సందర్శించిన నివాళులర్పించిన వారిలో సీపీఎం సీనియర్ నాయకులు సిద్దినేని కోటయ్య,సీపీఎం జిల్లా నాయకులు తన్నీరు కృష్ణార్జున రావు,తమ్మినేని కోటేశ్వరరావు,రంజాన్ పాషా,మడిపల్లి వెంకన్న ,మల్లెబోయిన రాజశేఖర్,మర్రి సన్మాతిరావు,మర్రి బాబు,దొనోజు పాపా చారి,జాలారు సైదయ్య,వేగినాటి బుచ్చి రామయ్య,జక్కంపూడి సైదులు ,గుంటి వెంకన్న,దొనకొండ ముత్తయ్య,పగిడిపల్లి వెంకటరావు,బోడపట్ల కార్తీక్,గజ్జి పట్టాభి,మాస్ లైన్ జిల్లా నాయకులు గుర్రం అచ్చయ్య,బీఆర్ఎస్ నాయకులు నల్లపునేని భాస్కర్ రావు,రమణయ్య, మంకెన నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# మానవత్వం చాటుకున్న పడమటి లోకవరం మాజీ గ్రామ సర్పంచ్ కళ్యాణపు కొండలరావు నవ్య దంపతులు



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 24 :**
మండల పరిధి పడమటి లోకవరం గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని పాడి పంటలతో ప్రతి ఒక్కరూ కళకళలాడుతూ ఉండాలని బెజవాడ కనకదుర్గమాత దేవిని కొలుస్తూ మండల పరిధి పడమటి లోకవరం గ్రామానికి చెందిన 40 మంది భక్తులు భవాని మాల దీక్షలో తలపిస్తూ ఆధ్యాత్మిక సేవలో నిమగ్నమైనారు ఈ దీక్షలకు గాను ఆ గ్రామ మాజీ సర్పంచ్ కళ్యాణపు కొండలరావు నవ్య దంపతులు తమ వంతుగా ఆర్థిక సహాయం అందిస్తూ ఆధ్యాత్మిక సేవలో గ్రామంలో ఆదర్శంగా నిలిచారు

**: వివరాలు ఇలా ఉన్నాయి :**
మండలంలోని పడమటి లోకవరం గ్రామంలో దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ కళ్యాణపు కొండలరావు నవ్య దంపతుల స్ఫూర్తికి నిదర్శనంగా మహిళలు పురుషులు అనే తేడా లేకుండా 40 మంది కలిసి సామూహికంగా భవాని దీక్ష వారు ధరించారు అందులో భాగంగా ప్రతిరోజు ఉదయం సాయంత్రం దుర్గామాత దేవి ప్రత్యేక అలంకరణ ప్రజలతో పాటుగా మాలధారులను కూడా కొండలరావు దంపతులతో పాటు మరీ కొంతమంది దాతలు ఆధ్యాత్మికంగా ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందిస్తున్నారు ఇలా భవాని దీక్ష మాలదారులతో పడమటి లోకవరం గ్రామం ఈ దసరా ఉత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక శోభను సంతరించుకొనదని చెప్పక తప్పదు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు పంపిణీ చేయాలి

- ప్రతి రైతుకి యూరియా కొరత లేకుండా చూడాలి.
- భారీ వర్షాలకు నష్టపోయిన పత్తి పెసర రైతులను ఆదుకోవాలి.
- ఇందిరమ్మ కమిటీలు రద్దు చేయాలి.
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు: పోతునేని, నున్న.





**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**
అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు పంపిణీ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలో పాతర్లపాడు గ్రామం నుండి చింతకాని మండల కేంద్రం వరకు ప్రజా సమస్యల పరిష్కరించేందుకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రకు సిపిఎం సీనియర్ నాయకులు కొండ్రు జానకి రామయ్య జండా ఊపి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రావు నున్న నాగేశ్వరరావు లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులు గాని నిరుపేదలు గాని అనేక విధాలుగా నష్టపోతున్నారని నిజమైన ఇందిరమ్మ లబ్ధిదారులు ఇంద్రమ్మ ఇల్లు రాక నష్టపోయారని ఒక్కొక్క గ్రామంలో ఇల్లు పొలాలు ఉన్న వారికి కాంగ్రెస్ కార్యకర్తలు ఇంద్రమ్మ కమిటీలు వేయడం వల్ల వారికి నచ్చిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం నిరుపేదలైన లబ్ధిదారులు నష్టపోయారు అన్నారు మరోపక్క యూరియా దొరకగా సొసైటీ కార్యాలయాల దగ్గర రైతులు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు క్యూలో నిలబడి తోపులాటలో యూరియా కోసం ప్రాణాలు పణంగా పెట్టి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఈ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. గతంలో యూరియా కొరత అనేది గతంలో ఏ ప్రభుత్వంలో లేదని ఈ ప్రభుత్వం వచ్చాకే ఇలాంటి సమస్యలు ఎక్కువైతున్నాయని వారు తెలిపారు. తక్షణమే గ్రామాలలో కూడా యూరియా రైతులకు అందుబాటులో ఉంచేలా చూడాలని వారు కోరారు. గ్రామాలలో ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో ఇంద్రమ్మ కమిటీలను రద్దుచేసి నిజమైన అర్హులకే అధికారుల చేత సర్వేలు నిర్వహించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు పత్తి పెసర రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయి తీరా పంట చేతికి వచ్చేసరికి వర్షాలతో వరదలతో పంటలు కొట్టుకుపోయి ఆత్మహత్యలు తీసుకునే పరిస్థితి దాపురించి ందన్నారు. మధిర నియోజకవర్గంలో ఎక్కువ శాతం రైతులు పత్తి పెసర సాగు చేసి ఎకరానికి 50 వేల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టి తీరా పంట చేతికి రాకపోయేసరికి రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టలాడుతున్నారన్నారు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టడం అప్పులు తీరక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది అన్నారు పాదయాత్రలో రేపల్లెవాడ గ్రామంలో వర్షాలకు నష్టపోయిన పత్తి పంటను పాదయాత్ర బృందం సందర్శించారు.. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయలు చొప్పున పత్తికి 20 వేలు రూపాయలు చొప్పున పెసరికి నష్టపరిహారం అందించాలనిరూపాయలు చొప్పున పెసరికి నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ పాదయాత్రకు బిఆర్ఎస్ మండల కమిటీ సంఘీభావం తెలిపారు. తాసిల్దార్ కార్యాలయంలో ధర్నాన్ని నిర్వహించారు అనంతరం తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ కి వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సామినేని రామారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, సిపిఎం మండల కార్యదర్శి రాచ బంటి రాము వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానకి రాములు కాటబత్తిని వీరబాబు రౌతు అప్పారావు మాదినేని రవి టిఆర్ఎస్ నాయకులు రమేష్ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు మండల కార్యదర్శి బొడ్డు వెంకటరామయ్య ఎస్.కె షబ్బీర్ ఎస్ కె జానీ మియా పనుకోటి రత్నాకర్ మహిళలు చిన్నారులు తదితరులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.

# వివిధ గ్రామాల్లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబురాలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండలం లోని వివిధ గ్రామాలలో బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో సంబురాలను ఘనంగా నిర్వహించారు.ఆటా, పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాధమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్: ఆర్.శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మండలం లోని పైనంపల్లి, నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం తదితర గ్రామాలలో వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ - ఆమరణ దీక్షకు మద్దతు



**-తొలి దశ తెలంగాణ ఉద్యమ తరహాలో బిసి ఉద్యమాన్ని నడిపిస్తాం**

**- బీసీలకు 42% రిజర్వేషన్ వచ్చేవరకు పోరాటం ఆగదు,-బీసీ సంఘాలు బీసీ నాయకులు ఏకతాటిపై రావాల్సిన సమయం ఆసన్నమైంది**

**-తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా. కే.వి. కృష్ణారావు**

**ఖమ్మం సూర్య బ్యూరో:**

ఈనెల 26న ఖమ్మం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టబోయే ఆమరణ నిరాహార దీక్షకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా. కే.వి. కృష్ణారావు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి పర్యవేక్షణలో, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ నేతృత్వంలో ఈ దీక్ష నిర్వహించబడనుంది. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ ఖచ్చితంగా అమలు చేయాలని దీక్ష ఉద్దేశమని ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ అమలుకు కట్టుబడి ఉందని, ఇందుకోసం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని కృష్ణారావు గుర్తుచేశారు. రాబోయే ఎన్నికల్లో ఎలాంటి అడ్డంకులు వచ్చినా కాంగ్రెస్ పరిష్కరించి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఆమరణ దీక్షకు బీసీ సంఘాలు, రాజకీయపార్టీలకు అతీతంగా అందరూ మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోడేపల్లి కృష్ణమాచారి, పసుపులేటి నాసరయ్య, పెళ్ళూరి విజయకుమార్, రెడ్డబోయిన వరలక్ష్మి, కామని అనంతలక్ష్మి, పుల్లారావు గౌడ్, శివరామకృష్ణ, మల్లికార్జున్, కూరపాటి సతీష్, గాజుల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 19 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలి..

**జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిణి జ్యోతి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



నవంబర్ 19 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదువులకై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిణి జి. జ్యోతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు యుఎస్ఏ, కెనడా, జర్మనీ, ఫ్రాన్స్, యు.కె., సింగపూర్, జపాన్, సౌత్ కొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అభ్యర్థి పీజీ చదివేందుకు గ్రాడ్యుయేషన్ లో 60 శాతం కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని, టోఫెల్, ఐఈఎల్టిఎస్., జి.ఆర్.ఈ., జి మ్యాట్, పిటిఈ లలో అర్హత కలిగి ఉండడంతో పాటు పాస్ పోర్ట్ కలిగి ఉండి విదేశీ విద్యాలయం లో ప్రవేశం పొంది ఉండాలని, వయస్సు 35 సంవత్సరాలకు మించరాదని తెలిపారు . ఆసక్తి గల ఖమ్మం జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులు https://telanganaepass.cgg.gov.in ద్వారా నవంబర్ 19 లోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బ్రాహ్మణపల్లి లో వైద్య శిబిరం

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో బుధవారం ఎంపీహెచ్చీ వైద్యురాలు డా. వేముల స్రవంతి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గత రెండు నెలల్లో మూడు డెంగ్యూ కేసులు, ఇతర జ్వరాలు ఎక్కువగా ఉన్న కారణంగా జ్వర పీడితులకు డెంగ్యూ, మలేరియా పరీక్ష నిర్వహించి ప్లేట్లెట్ కౌంట్ కొరకు రక్త నమూనాలను సేకరించడం జరిగింది. జ్వర బాధితులకు పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రజలు సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత శుభ్రత పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి ఆవరణలో వర్షపు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాలని పంచాయతీ సిబ్బంది సూచించారు. ఈ వైద్య శిబిరంలో డా. కావ్య, డా.రవళి, హెల్త్ సూపర్వైజర్స్ మంద దానయ్య, శోభారాణి, ఏఎన్ఎంలు పద్మ, ఫాతిమా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తూటికుంట్లలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలో బుధవారం గ్రేస్ జనరల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనట్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుళ్లూరు లక్ష్మీనర్సయ్య అన్నారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు సుమారు 150 మందికి వైద్య పరీక్షలు చేసి చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామంలో గ్రేస్ జనరల్ మల్టీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం పట్ల తుళ్లూరు లక్ష్మీ నర్సయ్య వైద్యులు మరియు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాపినేని చలపతిరావు, కన్నెటి సురేష్, గుడిపూడి రాజేష్, మోదుగు వినోద్ కుమార్, సోంపోగు యేసురత్నం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## షేక్. గౌస్ కుటుంబానికి అండగా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురం కి చెందిన షేక్. గౌస్ (40), అనారోగ్య సమస్యల కారణంగా ఆసుపత్రి నందు చికిత్స చేయించుకుంటున్న విషయం స్థానిక నాయకుల ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం ఏదులాపురం నందు వెళ్లి అర క్వింటా బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందించి వారి కుటుంబాన్నీ ఓదార్చారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి. సురేష్,ఎర్ర. శేఖర్ రెడ్డి, వెంపటి వెంకన్న, సురేష్ రెడ్డి,కళ్లెం. శేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల ఐలమ్మ జయంతి ఉత్సవాల నిర్వహణ కన్వీనర్ గా 'తమ్మారపు' ఎంపిక

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



ఈనెల 26న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపనున్న చిట్యాల ఐలమ్మ 130వ జయంతి ఉత్సవాల నిర్వహణకు కన్వీనర్ గా మండలంలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన తమ్మారపు బ్రహ్మయ్యను ఎంపిక చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చిట్యాల ఐలమ్మ జయంతి ఉత్సవాల నిర్వహణ కార్యక్రమంలో తనకు కన్వీనర్ గా అవకాశం కల్పించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, మధిర నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులకు తమ్మారపు బ్రహ్మయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## ముష్టికుంట్లలో ఎన్డిడిబి బృందం పర్యటన

**- మహిళా పాడి రైతులతో సమావేశం**

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డుకు చెందిన రిసోర్స్ పర్సన్ లు డా. జయవర్ధన్, సీజో ల బృందం బుధవారం మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో పర్యటించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన ఇందిరా డెయిరీ మండలాల్లోని గ్రామాల్లో ఉన్న పశు సంపద, పాల సేకరణ, స్వయం సహాయక సంఘాల సభ్యుల భాగస్వామ్యంతో పాలశీతలీకరణ కేంద్రాల ఏర్పాటుకు ఐఎండి ప్లాంట్ల నిర్వహించబోయే స్థలాలను పరిశీలించారు. అనంతరం మహిళా పాడి రైతులతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సెర్ఫ్ ప్రాజెక్టు మేనేజర్ డి సతీష్, అడిషనల్ డిఆర్డిఓ జయ శ్రీ, డిపిఎం శ్రీనివాస్, ఇందిరా మహిళా డెయిరీ ఏపిఎం జె లక్ష్మణరావు, ఏపీఎం లు ఎం శ్రీనివాసరావు, కొట్టే వెంకటేశ్వర్లు, సీసీలు, విఏఓ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బోనకల్ లో వైభవంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

**- మూడవరోజు అన్నపూర్ణేశ్వరి అవతారంలో అమ్మవారు**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

మండల వ్యాప్తంగా బోనకల్ తోపాటు గ్రామాల్లో దసరా పండుగ సందర్భంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మండల కేంద్రమైన బోనకల్లు గ్రామంలో స్థానిక షిరిడి సాయిబాబా మందిరం, ఎస్టి కాలనీలోని ఫ్రెండ్స్ యూత్, సేవాలాల్ యూత్, సొసైటీ సెంటర్, బొడ్రాయి సెంటర్, వెటర్నరీ హాస్పిటల్స్ సెంటర్, హై స్కూల్ సెంటర్, శివాలయం, పాత పోలీస్ స్టేషన్ సెంటర్ తో పాటు తదితర చోట్ల ఉత్సవ నిర్వహణ కమిటీలు దుర్గామాత అమ్మవారి విగ్రహ మందిరాల ఏర్పాటుచేసి మొదటి రోజు నుండి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే బతుకమ్మ ప్రకృతిని పూజించే గొప్ప పండుగగా మహిళా భక్తులు పూలతో బతుకమ్మలను పేర్చి ఆట, పాటలతో కోలాటలాడి బతుకమ్మను భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. బోనకల్ తో పాటు గ్రామాల్లో భక్తులు అధిక సంఖ్యలో దుర్గామాత అమ్మవారి విగ్రహ మందిరాల వద్దకు వచ్చి కనులారా దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రశాంతంగా దుర్గామాత అమ్మవారి ఉత్సవాలను తొమ్మిది రోజులు పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీలు పేర్కొన్నారు.

# ఇప్పుడు కాకపోతే ఇక ఎప్పుడు

- నా దీక్ష బీసీ బిడ్డల భవిష్యత్తు కోసం మాత్రమే.
- వేలాదిగా తరలి రండి.
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:
బుధవారం సత్తుపల్లి పట్టణంలోని వేంసూర్ రోడ్ లో గల రాణి ఫంక్షన్ హాల్ లో జరిగిన బీసీల కోసం సెప్టెంబర్ 26న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ చేయబోతున్న ఆమరణ నిరాహార దీక్ష సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ ... నేను చేస్తున్న ఈ దీక్ష నా కోసం కాదని బీసీ బిడ్డల భవిష్యత్తు కోసం అని శ్రీనివాస్ అన్న పిలిస్తేనే వస్తాం మాకు కబురు పంపలేదు అనుకోవద్దని అవకాశం ఉన్నంత వరకు అందరికీ సమాచారం ఇస్తున్నామని ఒకవేళ ఎవరికైనా సమాచారం అందకపోయినా విషయం తెలిసిన వెంటనే కదిలి రావాలని పిలిస్తే కాదు తెలిస్తే రావాలని అన్నారు. ఇప్పుడు కాకపోతే ఇక ముందు ముందు ఇలాంటి అవకాశం ఇట్లాంటి పోరాటం చేసే సందర్భం రాకపోవచ్చు అని ఈ ఉద్యమానికి ఖమ్మం జిల్లా వేదిక కావాలని ఈ దీక్షకు మీ మద్దతు కావాలని భవిష్యత్ తరాల బీసీ బిడ్డల బానిసత్వం సంఖ్యల విముక్తి కోసం ఖమ్మం కేంద్రంగా జరిగే దీక్ష రాష్ట్రంలో అగ్ని జ్వాలయి రగలబోతుందని ఈ కార్యక్రమానికి ఒక్కొక్కరై వందలై వేలాదిగా బీసీ దండై కదిలి రావాలని ఖమ్మం గుమ్మా నా కథను తొక్కలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్



తోట సుజలరాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి కమల పాషా, గ్రాండ్ మౌలాలి, మాజీ ఎంపీటీసీ వినుకొండ కృష్ణ, మాజీ కౌన్సిలర్ నాగుల మీరా, కంటి అప్పారావు, రైతు సంఘం అధ్యక్షులు వీరువాడ నాగభూషణం, టోపి శ్రీనివాస్, దుస వెంకటేశ్వర్లు, మానుకోట ప్రసాద్, నాని నాయుడు, సురేష్, వెంకటేశ్వర్లు, ధర్మ తేజ, సాయిలు, నిమ్మగడ్డ శ్రీకాంత్, మల్లెల శ్రీనివాసరావు, రామకృష్ణ, తోపాటుగా పెద్ద సంఖ్యలో బీసీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## మృతరాలి కుటుంబానికి, "వెంపటి. సురేష్ "ఆర్థిక భరోసా

ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్ :



ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని ఏదులాపురం నందు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, వెంపటి సురేష్ బాబు , మృతురాలు గరిక చుక్కమ్మ, కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి భరోసా కల్పించారు. ఎల్ల వేళలా మీకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎటువంటి సహాయానికయినా... మేమున్నామని కుటుంబానికి, భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూక్యా సురేష్ నాయక్ , పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పి. చారి , మున్సిపాలిటీ నాయకులు వెంపటి వెంకన్న , పసుపులేటి సత్యనారాయణ, కే. సురేష్ రెడ్డి, జెడీ, వేర్పుల వీరు , ఉగ్గ రామస్వామి , తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకే ప్రత్యేకమైన పండగ బతుకమ్మ

సూర్య ప్రతినిధి ఖమ్మం



తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్యస్థానిక మమత హాస్పిటల్ రోడ్ లోని శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు బుధవారం జరిగాయి కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ, బతుకమ్మ పండుగకు తెలంగాణ సిద్ధమైందని, మహాలయ అమావాస్య నాడు ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు ఆశ్వీయూజ అష్టమితో ముగుస్తాయని వివరించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజలకు అత్యంత ప్రధానమైనదిగా, తెలంగాణలో ఆడపడుచులు పకృతి సౌందర్యాన్ని అద్భుతమైన రంగు రంగుల పువ్వులతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకుంటారని తెలియజేశారు. అనంతరం వివిధ రకాల పూలను త్రికోణంలో అమర్చి చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మా పాటలను పాడారు. ఈ కార్యక్రమంలో డీ.జి.ఎం చేతన్ మాథుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపల్స్ టీ. ఎల్. ఎన్. శర్మ, నాగ ప్రవీణ, ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, డీన్స్ కెవిఆర్, హరినాద్ రెడ్డి, సత్యనారాయణ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన ఖమ్మం జిల్లా ఏఐటీయూసీ నేతలు.

### గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలి

ఖమ్మం సూర్య మేజర్ న్యూస్




పంచాయతీరాజ్ కమిషనర్ సృజనా ను ఖమ్మం జిల్లా ఏఐటీయూసీ మరియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది పెండింగ్ వేతనాలు, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల ఒకటో తారీకు వేతనాలు చెల్లించే విధంగా కృషి చేయాలని, అనారోగ్య కారణంగా మరణించిన ఉద్యోగుల స్థానంలో వారి కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించాలని గ్రామపంచాయతీ లో పనిచేస్తూ ఆన్లైన్ లో పేరు లేని వారిని వెంటనే ఆన్ లైన్ లో పేరు నమోదు చేయాలని, %జూళీ, జూ×% సౌకర్యం కల్పించాలని, గ్రామపంచాయతీలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబానికి 20 లక్షల అష్టపరిహారం చెల్లించాలని, గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని పర్మినెంట్ చేయాలని, అప్పటివరకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరడం జరిగింది
ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి వెంకట్ రాజ్యం గారు , కోశాధికారి ఆంజనేయులు గారు, డిప్యూటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య గారు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రామచంద్రయ్య గారు, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వడ్డే అంజయ్యగారు పద్మ , మంగీలాల్ , రాజగోపాల్ , కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## గర్భిణీ స్త్రీలకు ముర్రుపాల గురించి తెలియచెసిన అంగన్వాడీ కార్యకర్తలు..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 24) సింగరేణి మండలంలోని చీమలపాహాడు సెక్టార్బుధవారం బాజుమల్లాయిగ్నుడెం %ఉ% వెంకటాపురం అంగన్వాడీ సెంటర్ లో వసుదా ఈ కార్యక్రమానికి హాజరై పోషణామాసం సందర్భంగా ఐసిడిఎస్ గర్భిణీలకు, బాలింతలకు ముర్రుపాలు పట్టించడం 7 నెలలు నుండి 2 సంవత్సరములు వచ్చే వరకు తల్లి పాలతో పాటు అదనపు ఆహారం గురించి వివరించడం జరిగింది. సామ్ ఎంఎంఎలో ఉన్న పిల్లలకు బాలామృతం తో పాటు పౌష్టికాహారం ఆరోగ్య పరీక్షలు చేయించాలని వివరించి చెప్పడం జరిగింది. పోషణ అభియాన్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె కళ్యాణి, నాగమణి, ఎడబ్యా పి రాధాభాయ్ , వివిజయకుమారి ఆశా, బి సుశీల తదితరులు పాల్గొనినారు.

# రాజ్యాంగ పరిరక్షణకు పోరాడుదాం

-కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణకు, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని, అక్టోబర్ 2 నుండి 8 వరకు కెవిపిఎస్ 28 వసంతాల వేడుకల సందర్భంగా జిల్లావ్యాప్తంగా జెండావిష్కరణలు జరపాలనికెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో కెవిపిఎస్ సీనియర్ నాయకులు తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన కెవిపిఎస్ మండల మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా మనోహర్ హాజరై మాట్లాడుతూ దేశంలో పాలిస్తున్న మతోన్మాద శక్తులు తమ మనువాద సిద్ధాంతాలను ప్రజలపైన బలవంతంగా రుద్దడమే కాకుండా బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్నే రద్దుచేసి మనుస్మృతినీ తీసుకురావాలని కుట్రలు చేస్తున్నారనిఅన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో రాజ్యాంగ విలువలను తుంగలోకి తొక్కి దళితులపైన, మహిళలపైన హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నారని విమర్శించారు. సిఐటియు జిల్లా నాయకులు సిహెచ్. విఠల్ మాట్లాడుతూ ఎన్నికల్లో హామీలిచ్చి గెలిచి రెండేళ్లు గడుస్తున్న ప్రకటించిన సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. అనంతరం




మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు.నూతన మండల అధ్యక్ష, కార్యదర్శులుగా మామిడి మారేశ్వరరావు, చిల్లిముంత సీతారాములు, ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి వెంకటేశ్వరావు, సింగిశాల నాగప్రసాద్, సహాయ కార్యదర్శిగా గద్దం శ్రీను, గౌరవ సలహాదారులుగా తాండ్ర రాజేశ్వరరావు, తడికమల్ల చిరంజీవిలతో పాటు మరో ఆరుగురు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గాయం తిరుపతిరావు, రైతు సంఘం నాయకులు కృష్ణయ్య, కెవిపిఎస్ నాయకులు కొలికపోగు సుందర్ రావు, మరకాల వెంకటేశ్వరరావు, సింగిశాల సుజాత, నాగులు, ఇక్కిరాల ముత్తయ్య, వాడపల్లి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముద్ద పప్పు బతుకమ్మ వేడుకలు

ఖమ్మం సూర్య మేజర్ న్యూస్....



56వ డివిజన్ విజయనగర్ కాలనీ శ్రీ షిరిడి సాయి బాబా మందిర ప్రాంగణంలో ముద్ద పప్పు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు . మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంప్రదాయాలతో ఈ బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు . స్థానిక మహిళలు , చిన్నారులు ఉత్సాహంగా బతుకమ్మ ఆటలు , కోలాటాలు ఆడారు . అనంతరం ప్రసాద వితరణ , బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు ప్రముఖులు పాల్గొన్నారు .

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

-ఇంట్లో పని చేసిన వ్యక్తి ఇంటి నిర్మాణానికి రూ. 25000 అందజేత

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:



చిన్నప్పట్నుంచి తన ఇంట్లో పని చేసిన వ్యక్తికి గృహ నిర్మాణం చేసుకోవడం కోసం రూ. 25000 ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నాడు వెంపటి స్వామి. ఈ ఆర్థిక సహాయాన్ని తమ కుమార్తెలు అనుష ఆశల చేతులు మీదుగా అందజేశారు. ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఎదులాపురం గ్రామంలో వెంపటి కృష్ణయ్య కుటుంబానికి కొన్ని కంటే గోపయ్య చిరకాల అభిమానులుగా ఉండటమే కాకుండా ఎంతకాలం వారింట్లో పని చేశాడు. పొన్నగంటి గోపయ్య నూతన ఇల్లు నిర్మిస్తున్నాడంతో వెంబడి కృష్ణయ్య కుమారుడు వెంపటి స్వామి రూ ఇరవై ఐదు వేలు ఆర్థిక సాయం అందజేశారు చిన్ననాటి నుంచి మా ఇంట్లో సేవలందించినందున మా వంతుగా ఈ ఆర్థిక సాయం చేయడం దేవుడు మాకు ఇచ్చిన వరంగా భావిస్తున్నామని వెంపటి స్వామి తెలిపారు.

## హక్కులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత

- మానవ హక్కుల పై అవగాహన



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

పెనుబల్లి మండలంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు కొలిక్క పోగు ప్రభు మాదిగ ఆధ్వర్యంలో మానవ హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తికి మానవ హక్కులు ఉన్నాయని ఆ హక్కులను తెలుసుకొని వాటిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. హక్కులను వినియోగించుకోవడం ద్వారా సమాజం సుస్థిరంగా న్యాయంగా ఉంటుందని తెలిపారు. మానవ హక్కులు సమానత్వం కోసం పోరాడదమని అన్యాయాన్ని అందరం కలిసి ఎదుర్కొందామని పిలుపునిచ్చారు. 1989 చట్టం, 1995 నిబంధన న్యాయాన్ని సాధించే బలమైన సాధనమని అన్నారు. ప్రజలందరూ ఐక్యంగా నిలబడితే ఏ శక్తి మానవ హక్కులను అనగా తొక్క లేదని పేర్కొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి..

-ఉట్టి పడిన సంస్కృతీ సంప్రదాయాలు

ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్:





ఏదులాపురం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురం అంబరాన్ని తాకి ంది. కోటి వెలుగులై విర పూసింది. అవనిమీదికి వం గిన పూల సింగిడిగా మారి ంది. రంగుల రంగుల పూ ల హంగులై బతుకమ్మ నా ట్యమాడింది. తీరొక్క పువ్వు లతో కలబోత కనువిందు చేసింది. చిత్తూ చిత్తూల బొమ్మగా శివుడీ ముద్దుల బొమ్మగా బతుకమ్మ పూజలందుకుంది. పాఠశాలంతా పూలవ నంలా మారింది. పూలతో పేర్చిన బతుకమ్మలను ఒకచోటకు చేర్చి ఆడి పాడగా పాఠశాల మార్మోగింది. బతుకమ్మ సంబురాలు సంస్కృతి సంప్రదాయలకు అద్దం పట్టాయి. బతుకమ్మ సంబురాలు అట్టహాసంగా జరిగాయి. పూలసింగిడిని తలపించింది. తెలంగాణ సంస్కృతి ఎంత గొప్పదో చూపరులకు ప్రస్ఫుటం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అందరు దేవుళ్లను పూలతో పూజించడం మనం చూస్తాం.. మన తెలంగాణలో మాత్రం పూలనే బతుకమ్మగా పూజించడం మన సంస్కృతిలో ఉన్న విశిష్ట సంప్రదాయమన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ ఆల శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రకృతిని ప్రేమించి పూజించడమే బతుకమ్మ అన్నారు. ప్రపంచంలో అనేక జాతులు ఉన్నా.. ప్రకృతిని ఆరా ధించే ఏకైక జాతి తెలంగాణ వాసులే అన్నారు. సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఆటపాటలతో కోలాటాలు, నృత్యాలు చేసి హోరెత్తించారు. 'చిత్తూ చిత్తూల బొమ్మ శివునీ ముద్దుల గుమ్మ.. బంగారు బొమ్మ దొరికేనమ్మా.. ఈ వాడలోనా'..! 'ఏమేమి పువ్వప్పునే గౌరమ్మా.. ఏమేమి కాయొప్పునే గౌరమ్మా..! తంగేడు పువ్వొప్పునే గౌరమ్మా.. తంగేడి కాయొప్పుడే గౌరమ్మా'.. అంటూ ఆడి పాడి సందడి చేశారు. బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారీ బతుకమ్మను మధ్యలో ఉంచి కోలాటాలు, నృత్యాలు చేసి సంబురంగా ఆడి పాడారు. ఉత్సాహంగా పాల్గొని ఆడిపాడి సందడి చేసి అనంతరం ఊరిచెరువులో నిమజ్జనం చేశారు.ద్వాక్రా మహిళలు, గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు ఆశా వర్కర్లు మున్సిపల్ సిబ్బంది 4వరోజు నానబియ్యం బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి , మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు , మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయత, సమైక్యతకు ప్రతీక...

-నగర మేయర్ పునుకొల్లు నీరజ

-ఘనంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో నానే బియ్యం బతుకమ్మ వేడుకలు.....

ఖమ్మం సూర్య మేజర్ న్యూస్....




బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయత, సమైక్యతకు ప్రతీక అని నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో నానే బియ్యం బతుకమ్మ వేడుకలను తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా ఘనంగా నిర్వహించారు.నాల్గవ రోజు బుధవారం సాయంత్రం పూల పండుగ బతుకమ్మ వేడుకలలో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో పూలతో పేర్చిన బతుకమ్మలతో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కార్పొరేషన్, మెప్మా, మునిసిపాలిటీలకు చెందిన మహిళలు పెద్దఎత్తున పాల్గొని గౌరమ్మ తల్లిని పూజించి, బతుకమ్మలను పేర్చి ఆట, పాటలతో సందడి చేస్తూ బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ పూలను కొలిచే పండగ అని అన్నారు. మహిళల సాధికారతకు, సమాజంలో వారి పాత్రకు ప్రతీక బతుకమ్మ అని అన్నారు. పూలతో తయారు చేసిన బతుకమ్మ ప్రకృతి సమతుల్యత, పర్యావరణ పరిరక్షణకు సూచిక అని, బతుకమ్మ పాటలు మన ఆత్మీయతను, పరంపరలను కొత్త తరాలకు చేరవేసే శక్తివంతమైన సాధనం అని తెలిపారు.ఈ వేడుకల్లో నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య
గురువారం 25, సెప్టెంబర్ 2025

# విప్లవ పేరిట లేఖ వాస్తవమే

**-లేఖతో పాటు ఆడియోంద రికార్డు విడుదల**
**-ద్రోహులకు శిక్ష తప్పదని హెచ్చరిక**
**-బూటకపు లేఖలు రాయము అన్న మావోయిస్టులు**


భూస్వామ్య పెత్తందారులారా ఖబడ్దార్....
మీ ఆగడాలను కూకటి వేళ్ళతో పెకిలిస్తాం.

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని భూస్వాములు, రాజకీయ నాయకులు తమ తీరు మార్చుకోకపోతే శిక్ష తప్పదని హెచ్చరిస్తూ భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ బాధ్యురాలు విప్లవ పేరుతో గత శుక్రవారం లేఖ విడుదలైన సంగతి విదితమే...అయితే ఈ లేఖ బూటకమని పేర్కొంటూ లచ్చన్న పేరుతో మరొక లేఖ విడుదలైంది. లచ్చన్న పేరుతో విడుదలైన లేఖ అబద్ధమని పేర్కొంటూ బుధవారం సాయంత్రం విప్లవ పేరుతో ఒక లేఖ, ఆమె మాట్లాడిన ఆడియో రికార్డు సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. భూస్వాములు, పెత్తందారుల ఆగడాలను కూకటివేళ్లతో పెకలిస్తామనే హెడ్డింగ్ తో విడుదలైన లేఖలో గత వారం విప్లవ పేరుతో లేఖ విడుదల చేసింది. భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీయేనని స్పష్టత ఇచ్చారు. విప్లవకారులు బూటకపు లేఖలు రాయరని,బూటకపు ఉద్యమాలు చేయరని తెలిపారు. కొంతమంది రాజకీయ బ్రోకర్లు,విలేకరుల ముసుగులో ఉన్నవారు మావోయిస్టు పార్టీపై అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. అమరుల త్యాగాలకు బదులు తీసుకునేందుకు ద్రోహులను ప్రజాకోర్టులో శిక్షిస్తామని హెచ్చరించారు.

-విప్లవ ఆడియో రికార్డు విడుదల...

బికేఎఎస్ ఆర్ డివిజన్ కమిటీ పేరిట ఉమావోయిస్టుల విడుదల చేసిన ఆడియో రికార్డులో లాల్ సలాం కామ్రేడ్ అంటూ రెండుసార్లు చెప్పి ఆ తర్వాత తాను విప్లవనని శత్రువులు తమ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని, తాను గతంలో విడుదల చేసిన లేఖ సరి అయిన దేనని తెలిపారు. అయితే విప్లవ రాసిన మొదటి లేఖలో చర్ల దుమ్ముగూడెం మండలాలకు సంబంధించిన ప్రముఖ వ్యక్తులు, ఒక విలేఖరి పేర్లను ప్రస్తావించగా రెండవ లేఖలో మాత్రం ఇంకా కొంతమంది రాజకీయ బ్రోకర్లు విలేకరి ముసుగు వేసుకున్న వారు మావోయిస్టు పార్టీకి ద్రోహం చేస్తున్నారని పేర్కొనడం మండలంలో చర్చనీయాంశం అవుతుంది. లచ్చన్న పేరుతో వచ్చిన లేఖను చూసి ఊపిరి పీల్చుకున్న అధికార పార్టీ నాయకులు మళ్లీ విప్లవ పేరుతో లేఖ రావడంతో భయాందోళనలకు గురవుతున్నారని తెలుస్తోంది.

# రాష్ట్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే రాందాస్ నాయక్**
**-పంచాయతీ కార్యాలయ నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**
**-జూలూరుపాడు,పాపకొల్లు గ్రామాల మధ్య బీటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**
**-రూ 5 కోట్లతో రోడ్డు నిర్మాణం**
**-త్వరలో మరోకొన్ని రోడ్లు మంజూరు చేస్తామని హామీ**
**-కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆరోపణ**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ బుధవారం జూలూరుపాడు మండలంలో విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయితీలు సూరారం, కొత్తూరు, గుల్లరేవు గ్రామాల్లో పర్యటించి పంచాయతీ నూతన కార్యాలయ భవనాలను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రారంభించారు. వినోభనగర్, రామచంద్రపురం గ్రామాల్లో సిసి రోడ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాందాసు నాయక్ జూలూరుపాడు, పాపకొల్లు గ్రామాల మధ్య రహదారికి బీటి రోడ్డు నిర్మాణానికి పాపకొల్లు క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకం వద్ద కొబ్బరికాయ కొట్టారు.మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు 13 మందికి రూ 5లక్షల 41వేల 500ల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ పాపకొల్లు జూలూరుపాడు గ్రామాల మధ్య సుమారు మూడున్నర కిలోమీటర్ల మేర 5 కోట్ల రూపాయల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించనున్నామన్నారు.ఈ నిధులతో జూలూరుపాడు మండల కేంద్రం పాపకొల్లు క్రాస్ రోడ్డు నుంచి పాపకొల్లు గ్రామంలోని బొడ్రాయి సెంటర్ వరకు రహదారి విస్తీర్ణపనులు జరుగుతాయన్నారు. దీంతో పాపకొల్లు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు రహదారి ప్రయాణం సులభం అవుతుందని పేర్కొన్నారు.ప్రజల దీవెనలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం జూలూరుపాడు మండలం పరిధిలోని గ్రామాల్లో ఇప్పటికే కొన్ని గ్రామాల రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, తాను ఎమ్మెల్యేగా అనంతారం నల్లబండబోడు గ్రామాల మధ్య బిటి రోడ్డును నిర్మించామన్నారు. కొత్తూరు వినోభనగర్ గ్రామాలను అనుసంధానం చేస్తూ బీటీ రోడ్డు మంజూరు చేయించామని, బొజ్య తండా రాజారావుపేట గ్రామాల మధ్య బీటి రోడ్డు,మాచినేని పేట కరివారిగూడెం గ్రామాల రోడ్డు,సూరారం నుంచి గంగుల నాచారం వరకు బిటి రోడ్డును మంజూరు చేశామని పేర్కొన్నారు. రామచంద్రాపురం నల్ల బండ బోడు గ్రామాల మధ్య రోడ్డు మంజూరు అయిందన్నారు. మరికొన్ని గ్రామాల్లో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.త్వరలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మరో రెండు గ్రామాలకు రోడ్లు మంజూరు కానున్నాయని ఎమ్మెల్యే రాందాసు నాయక్ పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కొక్క సమస్యను అధిగమిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నారని ఎమ్మెల్యే అన్నారు.రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని, రాష్ట్ర ఖజానాను టిఆర్ఎస్ ముఖ్య నాయకులు తమ సొంత విలాసాలకు వాడుకున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు మండలంలో శరవేగంగా జరుగుతున్నాయన్నారు. మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాళ్లూరి రవి, తహశీల్దార్ తూమాటి శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వరరావు, ఎంపీఓ తులసిరామ్,ఆర్ఐ ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, ఖమ్మం డిసిసి అధ్యక్షుడు పువ్వాల దుర్గాప్రసాద్,మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, టిపిసిసి కార్యదర్శి నాగ సీతారాములు, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిశెట్టి రాంబాబు, దుద్దుకూరు సుమంత్, లేళ్ల గోపాల్ రెడ్డి, రామిశెట్టి నాగేశ్వరరావు,తోట శ్రీను, వేల్పుల నరసింహారావు, నర్వినేని పుల్లారావు, మోదుగు రామకృష్ణ,కొలిపాక వెంకటేశ్వర్లు, తాలూరి అచ్చయ్య, ప్రియాంక, బాబు తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి తీరంలో పోలీసుల నిఘా

**-పడవ రేవులను క్షుణ్ణంగా తనిఖీ**



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-మావోయిస్టు పార్టీ ఆవిర్భావ వారోత్సవాల నేపద్యంలో పినపాక మండలం లోని గోదావరి తీరం పరీవాహక ప్రాంతాలపై పోలీసులు నిఘా పెంచారు.గోదావరి ఆవలి ఒడ్డున ఉన్న ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో ఈనెల 21 నుండి మావోయిస్టు పార్టీ ఆవిర్భావ వారోత్సవాలకు పిలుపునిచ్చింది.ఈ నేపథ్యంలో ఏడూళ్ల బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై సురేష్‌లు గోదావరి ఆవలి ఒడ్డునుండి పడవల ద్వారా గోదావరి నది దాటే వారిని ఆరా తీస్తున్నారు. ఎప్పటికప్పుడు గోదావరి తీరంతో పాటు పినపాక మండలంలో తనిఖీలు చేపట్టారు. అపరిచిత వ్యక్తులపై దృష్టి సారిస్తున్నారు.

# గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**-ఇల్లందు డిఎస్పి చంద్రబాను**
**-పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ**



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్ బుధవారం ఇల్లందు డిఎస్పి చంద్రభాను ఆకస్మికంగా సందర్శించి పోలీస్ స్టేషన్లోని రికార్డును తనిఖీ చేసి స్టేషన్లోని ఆయుధాలను పరిశీలించారు. మావోయిస్టుల వార్షికోత్సవాల నేపథ్యంలో యాక్షన్ టీమ్ లుసంచరిస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. నేరాలు కనిపెట్టడంలో సీసీ కెమెరాలు ప్రత్యేక పాత్ర వహిస్తాయని మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రజలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సోమేశ్వర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లాభాల వాటాలో కార్మికులకు అన్యాయం



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి లాభాల వాటాలో కార్మికులకు అన్యాయం జరిగిందని ఏఐటియుసి డిప్యూటీ ప్రధానకార్యదర్శికె .సారయ్యఅన్నారు. బుధవారం కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో ఏఐటియుసి యూనియన్ ఆధ్వర్యంలో పిట్ మీటింగ్ ఏర్పాటు చేసి కార్మికులను ఉద్దేశించి సారయ్య,నజీర్ అహ్మద్ లు మాట్లాడారు. సింగరేణి కార్మికులకు లాభాల వాటా విషయంలో అన్యాయం జరిగిందని ,ఆశించినటువంటి లాభాల వాట పొందలేకపోయారని, ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సిఎం డి .బలరాంతో జరిగినటువంటి స్ట్రక్చరల్ మీటింగ్లో ,ఒప్పందం చేసుకున్న సొంతింటి పథకం, పెరక్స్ మీద ఇన్కమ్ టాక్స్, వడ్డీ లేని రుణం, మారు పేర్లు, ఇలా అనేక విషయాలు చర్చించినట్టు తెలిపారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కార్మికులకు ,సమస్యలను తెలుసుకొని ,వాటిని పరిష్కరించడంలో కార్మికులకు అండగా ఉంటుందని , కోయగూడెం ఓపెన్ కాస్ట్ ఐఎన్టియుసి. సీనియర్ నాయకుడు ఎస్టి అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ మాలోత్ హరి సింగ్ తో పాటు 30 మంది కార్మికులు చేరినట్లు తెలిపారు. కాంట్రాక్ట్ వర్కర్స్ సమస్యలు కూడా తెలుసుకొని, వాటిని పరిష్కరించడం, కాంట్రాక్ట్ వర్కర్లు కూడా దసరా పండుగను సంతోషంగా, కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని ,వారికి లాభాలలో వాటా రూ 5500 సాధించడం జరిగిందన్నారు. కార్మిక సోదరులకు ,తోడుగా ఉండేది ఎప్పటికైనా ఎర్రజెండానేనన్నారు. భవిష్యత్ ఇల్లందు పరిరక్షణకు జరిగే ఉద్యమాలకు కార్మికులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు, పిట్ సహాయ కార్యదర్శి సర్వర్, సామల శ్రీనివాస్, కరుణ, శంకర్, బ్రాంచ్ కమిటీ సభ్యుడు అజ్మీర కిషోర్, శ్రీనివాస్ , దల్ సింగ్, అయ్యోరి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా ఐఏఎస్ అధికారులు పయనించే రహదారి

-ఐటిడిఏ రోడ్డు మరమ్మతులు చేపట్టాలి..
-సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్..
-సిపిఐ ఎం ఆధ్వర్యంలో ఐటిడిఏ ఎదుట ధర్నా..





భద్రాచలంఆర్ సి, సూర్య( మేజర్ న్యూస్)- భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, భద్రాచలం సబ్ కలెక్టర్ ప్రతిరోజు ప్రయాణించే రహదారి అతి దారుణంగా ఉన్న పట్టించుకునే నాథుడు లేదని గుంటలమయమైన ఐటిడిఏ రోడ్డుని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సిపిఐ ఎం ఆధ్వర్యంలో కొమరం భీమ్ విగ్రహం నుండి నిరసన ప్రదర్శన నిర్వహించి ఐటిడిఏ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ భద్రాచలానికి చెందిన ఇద్దరు ఐఏఎస్ అధికారులు అనునిత్యం పయనించే రోడ్డు ఐటిడిఏ రోడ్డు అని అంతేకాకుండా భద్రాచలం పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ తో సహా ఏ ఇతర ఉన్నత అధికారులైన పయనించే ఈ రహదారి గత ఆరు నెలలుగా గుంతల మయమై అద్వానంగా తయారైన పంచాయతీ అధికారులు గానీ ఆర్ అండ్ బి అధికారులు గానీ పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు అత్యంత రద్దీగా ఉండే ఈ రోడ్డు మరమ్మతులకు నోచుకోకపోవడం వల్ల ఎన్నో ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు. రోడ్డుపై ఏర్పడ్డ గుంతలలో వర్షపు నీరు నిలిచి ద్విచక్ర వాహనాలే కాకుండా ఆటోలు సైతం ప్రమాదాలకు గురవుతున్నాయని అన్నారు. గత రెండు నెలలుగా సిపిఐఎం చేపట్టిన మాస్ లైన్ కార్యక్రమంలో భాగంగా ఐటిడిఏ రోడ్డు సందర్శించగా ఇక్కడి వ్యాపారస్తులు ప్రజలు ఐటిడిఏ రోడ్డు స్థితిపై తమ ఆవేదనను సిపిఐ ఎం నాయకత్వం వద్ద వెల్లబోసుకున్నారని అన్నారు. 43 గిరిజన మండలాలకు జవాబు దారిదితనంగా ఉన్న ఐటిడిఏ కెళ్లే ప్రధాన రహదారి ఇంత అద్వానంగా తయారైతే మారుమూల గిరిజన ప్రాంతాల పరిస్థితి ఏమిటని ఏజే రమేష్ ప్రశ్నించారు. భద్రాచలం గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారిగా ఐటిడిఏ పిఓనే ఉన్న నేపథ్యంలో వెంటనే పంచాయతీ నిధులతోనైనా ఐటీడీఏ ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో సిపిఐ ఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

**-రహదారి సమస్యపై ఉన్నత అధికారులతో చర్చించి పరిష్కారం చూపుతాం- ఐటీడీఏఓ**

ఐటిడిఏ రహదారిని మరమ్మతులు చేపట్టాలని సిపిఐఎం చేపట్టిన ధర్నా వద్దకు వచ్చిన ఐటిడిఏ ఏవో వినతి పత్రాన్ని స్వీకరించారు. రహదారి గుంతల మయం అయిన మాట వాస్తవమేనని సిపిఐ ఇచ్చిన వినతి పత్రంపై ఉన్నతాధికారులకు నివేదించి వీలైన త్వరగా మరమ్మతులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి, పుస్తెల జ్యోతి, కుంజ శ్రీనివాస్, జీవనజ్యోతి, ఎస్ అజయ్ కుమార్, డివైఎఫ్ఐ నాయకులు సతీష్ బాబు, ఆదివాసి సీనియర్ నాయకులు బిబిజి తిలక్, పిల్ల ఎంకన్న, ఎం సుబ్బలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరణ

**-సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు ఉత్తర్వుల విడుదల**



కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) - సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లుగా చేరి భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ గనులు లేదా సర్ఫేస్ లో పనిచేస్తూ 190/240 మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ అసిస్టెంట్ కేటగిరి - 1గా క్రమబద్ధీకరించేందుకు వీలుగా సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు విడుదల చేసింది. 2024 డిసెంబర్ 31 అంతకు ముందు తమ సంవత్సరకాలం సర్వీసు చేసిన వారిని భూగర్భ గనుల్లో అయితే 190 మస్టర్లు, ఓపెన్ కాస్ట్ గనుల్లో లేదా సర్ఫేస్ లో అయితే 240 మస్టర్లు పూర్తి చేసి ఉన్న బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1 గా క్రమబద్ధీకరించడానికి యాజమాన్యం అంగీకరించిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ క్రమబద్ధీకరణ విషయమై సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్, డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు లతో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జరిపిన చర్చల అనంతరం యాజమాన్యం ఈ సానుకూల నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు క్రమబదీకరణ ప్రతిపాదనలు పంపించాల్సిందిగా జనరల్ మేనేజర్ (పర్సనల్), ఐఆర్ అండ్ పిఎం బుధవారం అన్ని ఏరియాలకు ఒక సర్క్యులర్ జారీ చేశారు. ఏరియాల వారీగా: రామగుండం-2 ఏరియాలో 303 మంది బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1 గా క్రమబద్ధీకరించటం జరుగుతుంది. అలాగే భూపాలపల్లి ఏరియాలో 250 మందికి, శ్రీరాంపూర్ ఏరియాలో 241 మందికి, రామగుండం-3 అదేవిధంగా అడ్రియాల ఏరియాలలో 167 మందికి, రామగుండం-1 లో 156 మందికి, మందమర్రిలో 64 మందికి, కార్పోరేట్ లో 21 మందికి, కొత్తగూడెం ఏరియాలో 20 మందికి, మణుగూరు ఏరియాలో 19 మందికి, బెల్లంపల్లి ఏరియాలో 11 మందికి, ఇల్లందు ఏరియాలో ఆరుగురికి జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకరించే ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు.

## సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్



కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) - సింగరేణి మెడికల్, హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం షాలెం రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా పరిధిలోని వెంకటేష్ ఖని కోల్ మైన్ పర్యావరణ అనుమతులలో బాగంగా రుద్రంపూర్ గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు బుధవారం రుద్రంపూర్ పంచాయతీ కార్యాలయం లో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. దీనిలో భాగంగా ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన అవగాహన సదస్సు ను కల్పించి వివిద ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ ఉచిత మెడికల్ క్యాంప్ లో సింగరేణి మెయిన్ హాస్పిటల్ హెల్త్ డాక్టర్ డి. లలిత, స్టాఫ్ నర్స్ లలితా లక్ష్మి, వారి బృందం వారిచే మెడికల్ కాంప్ కు హాజరుయిన 80 మందికి చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించిన, ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన ఆరోగ్య సమస్యలను తెలుసుకొని నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధులనుండి ఎలా కాపాడుకోవాలో పాటించవలసిన పద్దతులు, సూచనలు, సలహాలు తెలియజేసి వారికి మందులను అందజేశారు. ఈ కార్యక్రమానికి వెంకటేష్ ఖని కోల్ మైన్ సంక్షేమ అధికారి ఎండి.ఖలీల్ అహ్మద్, ఫిట్ సెక్రటరీ ఏఐటియూసి యూనియన్ ఎం.ఆర్.కే.ప్రసాద్, ఫిట్ సెక్రటరీ ఐఎన్టియూసి యూనియన్ గోపు కుమార్, రుద్రంపూర్ గ్రామ సెక్రెటరీ బి.నరేందర్, గ్రామస్తులు, మెడికల్ సిబ్బంధి పాల్గొన్నారు.



## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల బోనస్ రూ 10వేలు చెల్లించాలి

**-ఈనెల 26న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా.**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల బోనస్ 10 వేలు ప్రకటించాలని, ఈనెల 26న జరిగే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ధర్నాలు జయప్రదం చేయాలని కోరుతూ కొత్తగూడెంలోని వివిధ డిపార్ట్మెంట్లో జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం ప్రచార నిర్వహించడం జరిగింది. ప్రచార కార్యక్రమంలో ప్రగశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్ పాల్గొని మాట్లాడుతూ రెండు రోజుల క్రితం సింగరేణి వార్షిక లాభాల్లో పర్మనెంట్ కార్మికులతో పాటు కాంటాక్ట్ కార్మికులకు కూడా లాభాల బోనస్ ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం. అయితే గత సంవత్సరం రూ 5 వేలు ప్రకటించిన ప్రభుత్వం ఈ సంవత్సరం వార్షిక లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికులకు అత్యంత తక్కువగా కార్మికులను తగా చేస్తూ రూ 500 లు ప్రకటించడాని కాంట్రాక్ట్ కార్మిక వర్గం అంతా కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఈ విషయంలో కోల్ బెల్ట్ ప్రాంతం ఎమ్మెల్యేలు రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి వద్ద మాట్లాడాలని సింగరేణి యాజమాన్యం పై ఒత్తిడి తేవాలని ఈ నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకొని ఆ కార్మికులకు కూడా రూ 10వేలు ప్రకటించే విధంగా చర్యలు తీసుకునే విధంగా చూడాలని కోరుతూ ఈనెల 26న కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో కాంటాక్ట్ కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసన తెలియజేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఒక కార్యక్రమంలో డిపార్ట్మెంట్ల కార్మికులు శంకర్ నాగమ్మ మల్లేష్ లోకేష్ సురేష్ తార రోజా లక్ష్మి పాల్గొన్నారు.



## ఘనంగా ఫ్యామిలీ డే, బతుకమ్మ వేడుకలు

**- సేవా సభ్యులకు, లేడీస్ క్లబ్ సభ్యులకు ఆటల పోటీలు**



కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)- ఫ్యామిలీ డే, బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం. షాలేం రాజు ఆదేశాల మేరకు, సేవ ప్రెసిడెంట్ జి. మధురవాణి సూచనల మేరకు బుధవారం కొత్తగూడెం ఏరియాలోని రామవరం సేవా సభ్యులకు, రుద్రంపూర్ సేవా సభ్యులకు, ధన్బాద్ సేవా, గౌతంపూర్ సేవా సభ్యులకు అలాగే లేడీస్ క్లబ్ సభ్యులకు వివిధ రకాల ఆటల పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి ముఖ్యం అతిధిగా రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డే, బతుకమ్మ వేడుకలలో భాగంగా ఈ ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీలలో గెలుపొందిన వారికి ఈనెల 27వ తేదీ ప్రగతివనంలో నిర్వహించే వేడుకలలో బహుమతులు బహుకరించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ వేడుకలకు ఉద్యోగులు, మహిళలు వారి కుటుంబ సభ్యులతో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా క్రీడల్లో పాల్గొనుటకు వచ్చిన సింగరేణి సేవ సమితి సభ్యులకు, లేడీస్ క్లబ్ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మజా కోటిరెడ్డి, లేడీస్ క్లబ్ సెక్రటరీ సునీతా మురళి, సేవా సెక్రెటరీ వై.అనిత, లేడీస్ క్లబ్ మహిళలు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

# పెద్దమ్మగుడిలో వైభవంగా 3వ రోజు అమ్మవారి ఉత్సవాలు

శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారములో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) లో ఈనెల 22న ప్రారంభమైన శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా 3వ రోజున ఋత్వికులు, దేవస్థాన అర్చకులచే ఉదయం ప్రాతః కాలార్చన, శ్రీ లక్ష్మీగణపతి అనుష్టానములు, వేదపారాయణ, నవగ్రహజపములు, శ్రీ సూక్త మన్య సూక్తపారాయణములు, సప్తశతి పారాయణము, శ్రీచక్రార్చన, సూర్య నమస్కారములు, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, రుద్రహెూమం నిర్వవిాంచబడినది. బుధవారమును పురస్కరించుకొని ఉదయం "నూతన శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారిఆలయములోని శ్రీ గణపతి స్వామివారికి పంచామృతాభిషేకము, కార్యసిద్ధి గణపతి పూజ" నిర్వహించనైనది. మధ్యాహ్నం 2 గం॥ల నుండి "ఛండీహెూమం", "లక్షకుంకుమార్చన" కార్యక్రమమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమాలలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, అడుసుమిల్లి సాయిబాబా, పెండ్లి రామిరెడ్డి, సందుపట్ల రమ్య, ధర్మరాజుల నాగేశ్వరరావు, చెవుగాని పాపారావు, చెరుకూరి శేఖర్ బాబు, దుగ్గిరాల సుధాకర్, శనిగారపు శ్రీనివాసరావు, భూక్యా గిరిప్రసాద్ , అర్చకులు, సిబ్బంది, భక్తులుపాల్గొన్నారు.

-3వ రోజు అమ్మవారు భక్తులకు "శ్రీ అన్నపూర్ణాదేవి" అలంకరణలో దర్శనమిచ్చారు సాయంత్రం నీరాజన మంత్రపుష్పం, తీర్ధప్రసాద వితరణ అనంతరం రాత్రి 8-00 గంటలకు 3వ రోజు జె సంతోషిమాత నృత్యాలయం, పాల్వంచ వారిచే కూచిపుడి నృత్యం నిర్వహించబడును. గురువారము ఉదయం 10.30 గంటలకు "శ్రీ లక్ష్మీనారాయణ స్వామివార్ల (అశ్వద్ధనారాయణ) కళ్యాణం" నిర్వహించబడును. ఉత్సవాల్లో 4వ రోజు అమ్మవారు "శ్రీ గాయత్రీదేవి అలంకారము"లో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

-పాల్వంచలోని వివిధ అమ్మవారి దేవాలయాలకు సారె అందచేత

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలు (దసరా)లను పురస్కరించుకుని కేశవాపురం-జగన్నాధపురం గ్రామాలలోని గ్రామదేవతలకు, పాల్వంచలోని అమ్మవారి దేవాలయలలోని అమ్మవార్లకు దేవస్థానం తరపున దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్, ధర్మకర్తలు, అర్చకులు పసుపు, కుంకుమ, చీర, పూలు, పండ్లు, గాజులు ఇతరత్ర సారెగా అందజేశారు.

# గోపయ్య చిత్రపటానికి నివాళులర్పించిన లకావత్ గిరిబాబు



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - మండలంలోని వెంగన్నపాలెం గ్రామంలో బుధవారం దుద్దుకురి గోపయ్య దశదిన కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్)పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన గిరిబాబు గోపయ్య చిత్రపట్టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తాళ్లూరి రామారావు, పోతురాజు రామారావు, పోతురాజు కృష్ణ, ఇల్లంగి తిరుపతి, బుడిపుడి ప్రతాప్, మోదుగు నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయశిక్షణతరగతులను జయప్రదం చేయండి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో నేడు, రేపు జరిగే పివైఎల్ .ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పి. వై. యల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ బుధవారం టేకులపల్లి లో పిలుపునిచ్చారు. అనంతరం మాట్లాడారు. దేశ భవిష్యత్తు యువత మీదనే ఆధారపడి ఉందని, నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం ,రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టాలమార్పుల వలన, నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. యువతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు, వ్యతిరేకంగా పోరాడాలని ,హిందూ మతోన్మాదం పేరుతో యువతను రెచ్చగొడుతూ, ఉద్యోగాలు ఇవ్వకుండా కులం, మతం, మద్యం, డ్రగ్స్ మత్తులో యువతను పెంచి పోషిస్తున్నారన్నారు. యువతరం అధిక సంఖ్యలో పాల్గొని శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని కోరారు.

# బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లోకి ఎమ్మెల్యే సమక్షంలో చేరికలు

**-గుళ్లరేవులో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న 10 కుటుంబాలు**

**-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)- మండలంలోని గుళ్లరేవు గ్రామంలో బుధవారం అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సమక్షంలో గ్రామానికి చెందిన 10 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్,మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,మండల నాయకులు దారావత్ రాంబాబు,బానోత్ జగన్,కాంగ్రెస్ పార్టీలో భూక్యా శివ, భద్రు, శ్రీను, నవీన్ భద్రు నాయక్, గుగులోత్ రామ్మూర్తి, బాదావత్ బాలు తదితరులు చేరారు.



# ములుగులో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

**-పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**



సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్) - ఆదివాసీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ములుగు జిల్లా మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్న అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్గొన్నారు. అనంతరం బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆలయ అభివృద్ధి బాధ్యతతో కూడిన భావోద్వేగమని పేర్కొన్నారు. ఈ పనులతో మంత్రి సీతక్కతోపాటు తన జన్మ ధన్యమైనట్లేనన్నారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఇస్తున్న కేంద్రం.. ఆదివాసుల కుంభమేళా 'మేడారం జాతర'కు మాత్రం ఎందుకు నిధులు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఈ జాతరకు జాతీయ హెూదా గుర్తింపు ఇవ్వాలని, ఈ మేరకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మోటార్ వెహికల్స్ డ్రైవర్స్, హెల్పర్స్ సమస్యలను పరిష్కరిస్తాం

**-ఐఎన్టియుసి కొత్తగూడం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం ఏరియాలోని లారీ డ్రైవర్స్ ,హెల్పర్స్ అసోసియేషన్ సమావేశం చిన్ని ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఎన్టియుసి కొత్తగూడం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొన్నారు. జె.వి.ఆర్ ఓ.సి.పి, నుండి కొత్తగూడెం ఆర్.సి.హెచ్.పి, బొగ్గు రవాణా చేసే మోటార్ వెహికల్స్ డ్రైవర్స్, హెల్పర్స్ సమస్యలను వారి యాజమాన్యంతో పాటు ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ ప్రసాద్ దృష్టికి తీసుకొని వెళ్లి, త్వరగా పరిష్కరిస్తామని రజాక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమురయ్య, అచ్చ నాగరాజు, సైమన్, మల్లికార్జున్, జాకీర్, నాగయ్య ,ముస్తఫా, ఎస్ రాజు, డ్రైవర్లు క్లీనర్లు పాల్గొన్నారు.



# నేడు కోల్ కత్తాలో జేబీసీసీఐ 6 వ స్టాండర్డైజేషన్ సమావేశం

**- హాజరవుతున్న ఐ.ఎన్.టీ.యు.సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- కోల్ కత్తాలో గురువారం జరగబోయే పి.ఎల్.ఆర్ దీపావళి బోనస్ పై జె.బి.సి.సి.ఐ 6 స్టాండర్డైజేషన్ సమావేశంలో దేశంలోని అతిపెద్ద కార్మిక సంఘటనా సంస్థ అయిన ఐ.ఎన్.టీ.యు.సి పాల్గొననుంది. ఐ.ఎన్.టీ.యు.సి పాల్గొనకుండా చేయాలని కొన్ని యూనియన్లు చేసిన కుట్రపూరిత ప్రయత్నాలను కోర్టు ఖండించింది. అదేవిధంగా, ఐ.ఎన్.టీ.యు.సిని హేళన చేసిన మరికొన్ని యూనియన్లకు గట్టి సమాధానం చెబుతూ, కోర్టు బుధవారం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సమావేశంలో ఐ.ఎన్.టీ.యు.సి అనుబంధ ఐ.ఎన్.ఎం.ఎఫ్ ఫెడరేషన్ తరపున అధ్యక్షుడు అనూప్ సింగ్, ప్రధాన కార్యదర్శి ఎస్.క్యూ జామా, ఐ.ఎన్.టీ.యు.సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పాల్గొననున్నారు. కోర్టు తీర్పుపై దేశవ్యాప్తంగా ఐ.ఎన్.టీ.యు.సి శ్రేణులు, కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.